


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 2 ఫిబ్రవరి 2026 | 17 పేజీలు


### మున్సిపాల్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం

# బీఆర్ఎస్ డ్రామాలు

- కేసీఆర్ ఏమీ దేశం కోసం పోరాటం చేసిన వ్యక్తి కాదు..
- ఫోన్ ట్యాపింగ్ చేసి వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూళ్లు చేసిన మాట వాస్తవం కాదా..
- ఆధారాలు లేకుండ సిట్ విచారణకు పిలవదు..
- మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్

**సూర్య ధర్మపురి:**
మున్సిపాల్ ఎన్నికల్లో సెంటిమెంట్ ను రగిలించి ఓట్లు దండుకోవడానికి సిట్ విచారణపై మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ లు డ్రామాలు ఆడుతున్నారమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్ విచారణపై మంత్రి స్పందించారు. ఫోన్ ట్యాఫింగ్ (మిగతా 2లో)





### డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-కేసీఆర్ ఆనవాళ్లు చెరిపి వేసేందుకే సిట్ నోటీసులు

-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫోన్ ట్యాపింగ్ అక్రమ కేసులో నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడం చూస్తుంటే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారనేది ప్రస్ఫుటంగా కనిపిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. అక్రమ కేసుల పేరిట బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై రేవంత్ సర్కార్ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఆదివారం పట్టణ ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాటాడుతూ కేసీఆర్‌కు సిట్ నోటీసులు చట్టవిరుద్ధం, రాజ్యాంగ వ్యతిరేక పద్ధతుల్లో ఇచ్చారని ధ్వజమెత్తారు. 65 ఏండ్లు పైబడినవారిని వారి నివాసం వద్దే విచారించాలని సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాల్లో ఉన్నప్పటికీ పోలీసులు విచారణకు హాజరు కావాలని అనడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ సాధకుడు, ప్రగతి ప్రబోధకుడు. పాలిస్తున్నది కాంగ్రెస్ అయినా ప్రజల గుండెల్లో ఇంకా కేసీఆర్ ఉన్నారని, ఆయన (మిగతా 2లో)

## ఆపరేషన్ స్మైల్ విజయవంతం

- 52 మంది బాలల సంరక్షణ
- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల** (వివరాలు లోపలి పేజీల్లో)

## కెసిఆర్ కు 'సిట్' నోటీసులపై భగ్గుమన్న సిరిసిల్ల

- జిల్లావ్యాప్తంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం

**సూర్య రాజన్న సిరిసిల్ల.** (వివరాలు లోపలి పేజీల్లో)

## అధికారులు నిద్రపోతున్నారా...?

- రోడ్లన్ని లారీల అడ్డాలా...?
- రెడ్డిపల్లి నుండి కొండపాక వరకు 5 కిలోమీటర్ల మేర 'లారీ' దిగ్బంధనం..

**సూర్య, వీణవంక** (వివరాలు లోపలి పేజీల్లో)

### సారు మందలించాడు...

# అధికారి విధులు నిర్వర్తించాడు...

- అడిషనల్ కలెక్టర్ ఆదేశంతో శిల పలకలు మూసివేత..
- సూర్య కథనానికి స్పందన..




**సూర్య మెట్‌పల్లి:-**
పెద్ద సారు మందలించడంతో ఓ అధికారి స్పందించి తన విధులు నిర్వర్తించాడు. వివరాల్లోకి వెళితే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన పట్టణ మున్సిపల్ లోని టౌన్ ప్లానింగ్ అధికారి ఎన్నికల నియమావళి పాటించడం లేదని (మిగతా 2లో)


కోడ్ కూసినా

నిద్రలేవని యంత్రాంగం..

- అమలుకాని ఎన్నికల నియమావళి
- కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ పట్టింపు కరువు..

సూర్య మెట్‌పల్లి

### వేములవాడ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ

# అభ్యర్థులను గెలిపించండి

- రాజన్న ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

2లో

**సూర్య, వేములవాడ**



# మున్సిపాల్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం బీఆర్ఎస్ డ్రామాలు

**(మొదటి పేజీ తరువాయి)**

విషయంలో కేసీఆర్ ను సిట్ విచారణకు పిలిస్తే దేశం కోసం పోరాటం చేసిన వ్యక్తిగా శాంతి యాత్రలు ఇంకో యాత్రలు అని పిలుపునిస్తు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం బీఆర్ఎస్ పార్టీ చేస్తుందని మంత్రి అన్నారు. మున్సిపాల్ ఎన్నికల్లో లబ్ది పొందడానికి మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లు ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ చేసి వ్యాపారుల భూములు రాయించుకున్నది, డబ్బులు వసూళ్లు చేసింది నిజం కాదా మంత్రి అని ప్రశ్నించారు. మీరు చేసిన పాపాలు కాళేశ్వరం ఒక్కటి అయితే రెండవది ఫోన్ ట్యాపింగ్ అని మంత్రి అడ్లూరి మండి పడ్డారు. ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత దుర్మార్గమైన చర్యగా మంత్రి అభివర్ణించారు. రాష్ట్రంలో 10ఏళ్లు అధికారంలో ఉండి కల్వకుంట్ల రాజ్యాన్ని తీసుకువస్తామని భావిస్తే ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. పదేళ్ల పాటు మీరు చేసిన పాపాలు, అక్రమాలు ఒకోక్కటి వెలుగులోకి వస్తుంటే జనం ఆశ్చర్యపోతున్నారని అన్నారు. దేశంలోని పేద ప్రజలకు ఉపాధి కల్పించే జాతీయ ఉపాధి హామీ పథకం దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉండేదన్నారు. పేద ప్రజలకు 100 రోజు పని కల్పిస్తే ఆకుటుంబానికి ఎంతో చేయూతగా ఉండేదని ఇలాంటి ఉపాధిహామీని రద్దు చేస్తే ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఫాంహౌజ్ నుంచి బయటికి వచ్చి కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి ప్రశ్నించారు. వ్యక్తిగతంగా అతనికి నొప్పి అయినప్పుడు మాత్రమే రాష్ట్ర ప్రజలు విఫరితమైన అందోళనలో ఉన్నట్లు బీఆర్ఎస్ మాజీ మంత్రులు వ్యవరిస్తున్నారని అన్నారు. వాస్తవాలు ఎప్పుడు దాగవని, సిట్ ఏలాంటి ఆధారాలు లేకుండ నోటిసులు ఇవ్వదని మంత్రి అడ్లూరి అన్నారు. విచారణ చేస్తేనే మీరు దోషులా కాదా అనేది తెలుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు తప్పు చేసి దొరికి పోయారని ఏలా తప్పించుకోవాలో తెలియక సెంటిమెంట్ ను రగిలిస్తున్నారని మంత్రి ఆరోపించారు. చట్టం తన పని తాను చేసుకుంటు పోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యక్తి గతంగా తీసుకుంటే ఇప్పటి వరకు బీఆర్ఎస్ నాయకులు ఒక్కరు రోడ్డు మీద తిరిగే వారు కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండు ఉండాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. మీరు చేసిన పాపాలకు సిట్ తో పాటు రేపు కాళేశ్వరం విషయంలో సీబీఐ సైతం వస్తుందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారం అడ్డంపెట్టుకొని చేసిన దోపిడికి తెలంగాణ ప్రజలకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు సమాధానం చెప్పాలని మంత్రి అన్నారు. తోడ పుట్టిన చెల్లి, కన్న బిడ్డ కవిత ఫోన్ ట్యాపింగ్ పై చేసిన ఆరోపణలకు ముందు సమాధానం చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు గుడ్ల రవి, సింహరాజు ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందనీ, వేములవాడలో నేను ఎమ్మెల్యేగా ఉన్నాననీ, పట్టణంలో, రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యన్నారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గతంలో బీజేపీ,బీఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారనీ, గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించార న్నారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలని కోరారనీ, వారు గతంలో పట్టణ అభివృద్ధిని కేవలం రంగు రంగుల బ్రోచర్లలో మాత్రమే చూపించారన్నారు. కేసీఆర్ నా లగ్గం ఇక్కడే అయ్యింది వేములవాడ రాజన్న అభివృద్ధి చేస్తాం అని మోసం చేశారని ఆరోపించారు. రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని, ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నామన్నారు. వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని, 50 ఏళ్ల రాజన్న భక్తులు,పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయ న్నారు. 10 కోట్లతో మూలవాగులో గుడి చెరువులో కలవకుండా పనులు చేస్తున్నామని, గత ప్రభుత్వం హయాంలో ఎన్నికలు వస్తే కుల సంఘాల వద్దకు వెళ్లి నకిలీ మంజూరు పత్రాలు ఇచ్చారన్నారు. ప్రజా ప్రభుత్వంలో పట్టణంలోని 56 కుల సంఘాలకు 3 కోట్ల పై చిలుకు నిధులు మంజూరు చేశామనీ, ప్రజలు కోరుకొనే విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాలలో గాలికి వదిలేసిన పనులను గాడిలో పెడుతున్నామనీ, 70 ఏళ్లలో చేయలేని అప్పు కెసిఆర్ పది సంవత్సరాలలో చేశారన్నారు. రాష్ట్రాన్ని దోపిడీ చేసి విధ్వంసం సృష్టించారని, వారు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినం అని గొప్పలు చెప్పుకుంటే అది కాస్త కులేశ్వరం అయ్యిందన న్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన అభివృద్ధి ఎక్కడ కూడా ఆపలేదనీ, వేములవాడ




పట్టణంలో ప్రతి గల్లీలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతున్నాయనీ, ఇంకా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామ న్నారు. 5 ఏళ్లలో రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మంజూరు చేస్తామనీ, ఆపద వస్తె సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని, ఎక్కడ హాస్పిటల్ లో అయినా ఎల్ ఓ సి అనేక మందికి అందజేస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యే ఎలా ఉండే వాడనీ, మీకు తెలుసు అన్నారు. నేను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, వార్డు అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారని, వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# అధిక నిధులు కేటాయిస్తే విద్యారంగ అభివృద్ధి

## - డిటిఎఫ్

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యారంగం బాగుపడాలని, విద్యారంగ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని డిటిఎఫ్ నాయకులు ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో మండల వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామన్ స్కూల్ సిస్టం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పిఆర్సి నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రిటైర్ మెంట్ పొందిన ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏ మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ డిటిఎఫ్ జోన్ కన్వీనర్ ఎస్. చక్రధర్, బండ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఆడిట్ కమిటి కన్వినర్ శంకర్, విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రత్నం, రాష్ట్ర కౌన్సిలర్ సదానందం, సీనియర్ నాయకులు మల్లేశం, రమేష్ లు పాల్గొన్నారు.

**- నూతన డిటిఎఫ్ కార్యవర్గం...**

డిటిఎఫ్ హుజురాబాద్ మండల శాఖ అధ్యక్షులుగా భేతి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కనకం వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా మహేందర్ రెడ్డి, పద్మ శ్రీ, ఎస్. విక్రమ్, జి. ఆంజనేయులు, కార్యదర్శులుగా ఎం. రాజేష్, ఎం. వేణు, ఎల్. శ్రీనివాస్, ఎం. సత్యరాజం, జిల్లా కౌన్సిలర్లుగా పి. ఈశ్వర్ రెడ్డి, ఎస్. చక్రధర్, వి. శంకర్, ఎ. శ్రీనివాస్, బి. శ్రీనివాస్, జి. చిరంజీవి, జి. వెంకట్రాజన్ లు ఎన్నికయ్యారు.

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**

పదేండ్ల పాలన విజయగాథలే ఇప్పటికీ విశ్వవీధుల్లో రెపరెపలాడుతున్నాయని అన్నారు. అందుకే కాంగ్రెస్ వాళ్లకు కేసీఆర్ అంటే అక్కసు.. ఆ మహనీయుని ఆనవాళ్లు చెరిపేయాలనే కుట్రలో భాగంగా సిట్ నోటీసులు అని చెప్పారు. మాయదారి ఎత్తులతో, మోసకారి జిత్తులతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలకులు చేసిందేమీ లేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తు న్నారని మరో మారు ఆరోపించారు. చెల్లని కేసులు, డొల్ల నోటీసులతో కొండపైకి బండను ఎక్కించాలని ఆపసోపాలు పడుతున్నారని, ఆకాశంపైకి ఉమ్మేసే వికృత సాహసానికి ఒడిగడుతుండడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు ఎన్ని కుట్రలు చేసిన వారి గ్రాఫ్ పెరిగేది లేదని, కేసీఆర్ ముద్ర చెరిగేది కాదనే వాస్తవ విషయాన్ని వారు తెలుసుకోవాలని హితవు పలికారు. మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, పర్లపల్లి రవి, నడిపెల్లి మురళీధర్ రావు, గుంపుల లక్ష్మి, జడ్సన్, సట్టు శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, కోడి రామకృష్ణ, గుర్రం పద్మ, రమ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సారు మందలించాడు...అధికారి విధులు నిర్వర్తించాడు...


**(మొదటి పేజీ తరువాయి)**

గత రెండు రోజుల క్రితం జనవరి 31వ తేదీన "సూర్య దినపత్రిక" జిల్లా పేజి లో "కోడ్ కూసిన నిద్ర లేవని యంత్రాంగం" అనే వార్త కథనం ప్రచురితం కావడంతో మెట్‌పల్లి మున్సిపల్ ప్రత్యేక పాలన అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.రాజ గౌడ్ ఎన్నికల నియమావళిని పాటించని టౌన్ ప్లానింగ్ అధికారిని మందలించినట్లు సమాచారం దీంతో స్పందించిన అధికారి తన సిబ్బందితో శిల పలకలు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతికించి శిల పలకలు కనబడకుండా ఏర్పాట్లు చేయించాడు.

## చల్లూరులో 'ఏఎఫ్ కలెక్షన్స్' ప్రారంభం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఏఎఫ్ కలెక్షన్స్' వస్త్ర దుకాణాన్ని జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాలా బాలకృష్ణ రావు




ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లూరు గ్రామ స్తులు బట్టల కొనుగోలు కోసం ప్రతి చిన్న అవసరానికి జమ్మికుంట, కరీంనగర్ వరకు వెళ్లాల్సి వస్తోందని, ఆ ఇబ్బందులను గమనించి స్థానికం గానే ఈ షోరూమ్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినం దనీయమ న్నారు. జమ్మికుంటలోని ప్రధాన షాపులకు దీటుగా, లేటెస్ట్ కలెక్షన్లతో ఈ దుకాణాన్ని ప్రారంభించిన యజమాని ఫయాజుద్దీన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.? ఈ కార్యక్రమంలో ?సంపత్ రెడ్డి చల్లూర్ గ్రామ సర్పంచ్,? ఫసియుద్దీన్ ఉప సర్పంచ్, ?పొదిల్లా రమేష్ మాజీ సర్పంచ్, ?ఫయాజుద్దీన్ షాప్ యజమాని, స్థానిక నాయకులు, గ్రామస్తులు ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. స్థానికంగానే నాణ్యమైన వస్త్రాలు లభిస్తుండటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేటి నుండి సిఎం కప్ క్రీడలు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 2వ తేది నుంచి హుజురాబాద్ మండల స్థాయి సిఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎంపిడివో టి. సునీత, ఎంఈఓ శ్రీనివాస్ లు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ... ఫిబ్రవరి 2,3 లలో చెల్పూర్ లో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయి వివిధ క్లస్టర్లు సింగాపూర్, సిర్సపల్లి, పెద్ద పాపయ్యపల్లి, చెల్పూర్, జూపాక, కందుగులలో ఎంపికైన క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొంటారని అన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్న జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో మైదానంలో హాజరుకావాలని అన్నారు. ఫిబ్రవరి 2న ఉదయం 9.30 గంటలకు ఖోఖో, కబడ్డీ బాల బాలికలకు, 3న వాలీబాల్ అథ్లెటిక్స్ యోగా పోటీలు జరుగుతాయని అన్నారు.

## జగిత్యాలలో నేటి ప్రజావాణి రద్దు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కోడ్ ముగిసే వరకు ప్రజల నుంచి వినతుల స్వీకరణ ఉండదని, ఆ తర్వాతే యథావిధిగా కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మార్పును జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 2 ఫిబ్రవరి 2026 3


# ఆపరేషన్ స్మైల్ విజయవంతం

### - 52 మంది బాలల సంరక్షణ - జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించిన 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమం విజయవంతమైందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపిఎస్ తెలిపారు. జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 52 మంది బాలబాలికలను గుర్తించి రక్షించినట్లు ఆయన పేర్కొన్నారు.రక్షించబడిన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి, వారి తల్లిదండ్రులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సురక్షితంగా అప్పగించడం జరిగిందన్నారు. కాగా, 18 ఏళ్ల లోపు బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరిస్తూ, ఇప్పటివరకు 4 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు.



**- సమిష్టి కృషితోనే సాధ్యం**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఏటా రెండుసార్లు 'ఆపరేషన్ స్మైల్', 'ఆపరేషన్ ముస్కాన్' నిర్వహిస్తోందని గుర్తుచేశారు. ఈ ఏడాది పోలీస్, లేబర్, ఎడ్యుకేషన్, రెవెన్యూ, హెల్త్ మరియు చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వీధి బాలలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడలతో క్రమశిక్షణ పెరుగుతుంది

### - ఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి - రుద్రంగిలో విజేతలకు బహుమతులు అందజేత

**సూర్య రుద్రంగి**

గ్రామీణ యువత క్రీడల్లో మరింత రాణించాలని, క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకకు నాయకులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి 25 వేల రూపాయలతో పాటు కప్పును తంగళ్లపల్లి, రెండవ బహుమతి 15 వేల రూపాయలు కప్పును రుద్రంగి టీమ్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను ఉత్సాహపరుచాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో రుద్రంగి టీమ్ సభ్యులు ఉమ్మడి కరీంనగర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలన్నారు. యువత ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణతో పాటు పలువురితో స్నేహభావ సంబంధం నెలకుంటుందన్నారు.ప్రథమ బహుమతి 25వేలు దాత బోయిని రాజు, ట్రోఫీల దాత ఎర్రం గంగనర్సయ్య బ్రదర్ల తో పాటు పలువురు దాతాలను టోర్నమెంట్ నిర్వాహకులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ సామ మోహన్ రెడ్డి నాయకులు ఎర్రం గంగనర్సయ్య, తర్రె మనోహర్, నంద్యాడపు వెంకటేష్, ఉప్పులూటి పదాల గణేష్, ఎర్రం అరవింద్, పదాల గణేష్, పొన్నూరు శ్రీనివాస్, పుట్కపు మహిపాల్, కొడగంటి శ్యామ్ తోపాటు క్రీడాకారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



# కెసిఆర్‌కు సిట్ నోటీసులు...
# నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం

### - మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకుల నిరసనలు, ధర్నాలు - ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

**సూర్య గంభీరావుపేట**

ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు గురిచేస్తుందని, కెసిఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడానికి నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు మండల వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. పలుచోట్ల నిరసనలు ధర్నాలు చేపట్టారు. మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి-సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి మాట్లాడు... రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ను వేధించటం ప్రభుత్వం మానుకోవాలని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి నాయకులు గంధ్యాడపు రాజు ఎగదండి స్వామి, పిట్ల శ్రీమతి లింగం యాదవ్ కిషన్ రావు రాజనర్సు పిట్ల బాబు దేవేందర్ వెంకటస్వామి శివయ్య మిను శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## గోవిందరాజుల స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరైన చల్మెడ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల గోవిందరాజుల స్వామివారి కల్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మాజీ కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు రాఘవరెడ్డి బైరగొని రమేష్, కరుణాకర్, రాజయ్య, గోపాల్ గబ్బర్ సింగ్, చందు, హైమద్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. మాజీ సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను. ఆదివారం దగ్ధం చేశారు. మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, దేవరాజు, ఉస్మాన్, భాస్కర్, శ్రీరామ్ నాయక్, రాజు నాయక్, దేవరాజు, రవి, పద్మయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

## ఉచిత కోచింగ్ ట్యూషన్ గ్రామంలో ప్రారంభించిన కన్నం సుదర్శన్

**సూర్యబోయినపల్లి**



మండలము అనంతపల్లి గ్రామానికి చెందిన వాగేశ్వరి కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కన్నం సుదర్శన్ పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో గ్రామంలో ఆదివారం ఉచిత కోచింగ్, ట్యూషన్ సెంటర్ ప్రారంభించారు. తల్లిదండ్రులు సహకరించి పిల్లలని పంపించడం జరిగింది. గురుకులకి అప్లై చేసుకున్న విద్యార్థులకి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందచేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు 1వ తరగతి నుండి 12 వ తరగతి విద్యార్థులు ఈ ఉచిత ట్యూషన్,కోచింగ్ సెంటర్‌ను వినియోగించుకోగలరని సుదర్శన్ కోరారు.

## రైతులు ఎరువుల కొనుగోలు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు**


**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుండి ఎరువుల కొనుగోలు యాప్ అందుబాటులోకి వచ్చింది. ఇకపై ఎవరైన రైతులు యూరియా కొనుగోలు చేయాలంటే ఖచ్చితంగా ఎరువుల యాప్ ద్వారానే తమకు కావాల్సిన యూరియా సంచులు ముందుగా బుకింగ్ చేసికోవాలి అని చందుర్తి మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు. రైతులకు యూరియా ఎరువుల సరఫరాను పారదర్శకంగా సులభంగా అందించేందుకు ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్ ను ప్రవేశపెట్టింది. ఇకపై యూరియా ఎరువులు ఆఫ్‌లైన్‌లో విక్రయాలు ఉండవు. రైతులు తప్పనిసరిగా యాప్ ద్వారా ముందస్తుగా బుకింగ్ చేసుకుని కొనుగోలు చేయాలని యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పనులు ప్రారంభించని ఇందిరమ్మ ఇల్లు రద్దు

**- ఎంపీడీవో భీమ జయశీల**

**సూర్య బోయినపల్లి**



ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు నిర్మాణ పనులు ప్రారంభించక పోవడంతో మండలంలోని 177 ఇండ్లను రద్దు చేసినట్లు ఎంపీడీవో భీమ జయశీల తెలిపారు. బోయినపల్లి తోపాటు మండలంలో పలు గ్రామాలలో మొదటి విడత లో మంజూరైన ఇండ్ల నిర్మాణం చేపట్టని వారి మంజూరును రద్దు చేశారు. అనంతపల్లి 42, మండలంలోని పలు గ్రామాల్లో 135 మొత్తం 177 ఇండ్లు రద్దు అయినట్లు ఈ సందర్భంగా తెలిపారు. లబ్దిదారులకు పలుమార్లు అధికారులు అవగాహన కల్పించినప్పటికీ నిర్మాణ సమయం దాటిపోవడంతో ఇండ్లు రద్దు అయినట్లు తెలిపారు

## వంతడుపులలో వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య ఇల్లంతకుంట**



మండలంలోని వంతడుపుల గ్రామంలో గ్రామ సర్పంచ్ మర్కాడి లావణ్య రవి,పాలకవర్గం ఆధ్వర్యంలో సుప్రీం హాస్పిటల్, కరీంనగర్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.గ్రామస్థులు వైద్య శిబిరంలో దాదాపుగా 250 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.శిబిరానికి విశేష స్పందన లభించింది.కరీంనగర్ సుప్రీం హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌పై కేసులు నమోదు చేయడం

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

### - మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు - కేసీఆర్‌కు సిట్ నోటీసులపై నిరసన

**సూర్య మెట్‌పల్లి**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని. కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతిక అని ఆయనను కేసుల పేరుతో వేధిస్తే ఊరుకునేది లేదని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. కేసీఆర్ కు సిట్ నోటీసులు, విచారణకు నిరసనగా చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో బాగంగా పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్ స్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ. కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడం పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రాజకీయ కక్ష సాధింపు



చర్య అని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన కేసీఆర్ ప్రజాదరణను తట్టుకోలేకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ, ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందన్నారు పరిపాలన గాలికి వదిలేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారని. తెలంగాణ వ్యతిరేక శక్తుల ప్రేరణతో కేసీఆర్‌పై పగ తీర్చుకోవాలని చూస్తున్నారని. తన మనవడి కోసం ఏడు కోట్లతో గ్రౌండ్ నిర్మించుకున్న రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సొమ్ముతో సరదాలు తీర్చుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదన్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ ఆత్మగౌరవం అని ఆయన జోలికి వస్తే తెలంగాణ తిరగబడుతుందని హెచ్చరించారు.సిట్ విచారణపై ప్రభుత్వానికి నమ్మకం ఉంటే.. విచారణాంశాలు గాంధీ భవన్‌లో ఎలా ప్రత్యక్షమవుతాయని ప్రశ్నించారు.సిట్ చీఫ్ సజ్జనారా లేక మహేష్ కుమార్ గౌడా అని అన్నారు. సాక్షులను నిందితులుగా చిత్రీకరించే కుట్ర జరుగుతోందని. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ 'లొట్టపీసు' కేసులని కేసీఆర్‌ను ఇబ్బంది పెడితే ప్రజలు ఊరుకోరన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.



### సిట్ నోటీసులకు నిరసనగా

# వెల్గటూర్ మండల కేంద్రంలో రాస్తారోకో, దిష్టిబొమ్మ దహనం

**సూర్య వెల్గటూర్**

ఫోన్ టాంపరింగ్ కేసు విచారణలో సీట్ అధికారులు చట్టవిరుద్ధం రాజ్యాంగ వ్యతిరేకంగా తెలంగాణ తోలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ వెల్గటూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచంద్రం గౌడ్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందేనని,ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్



ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పిలువు మేరకు మండల వ్యాప్తంగా నిరసనలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తూ చట్ట విరుద్ధంగా కుట్ర పన్నుతుందన్నారు.బిఆర్ ఎస్ పార్టీపై ఎన్ని కుట్రలు చేసిన ఎదుర్కొనేందుకు సిద్దగా ఉన్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక వెంకటేష్, చల్లూ రామచంద్రం గౌడ్, రంగు తిరుపతి, మూగల సత్యం, పరుష కోటయ్య, ద్యావన పల్లి సుధాకర్, కొప్పుల విద్యా సాగర్, కుమ్మరి వెంకటేష్, బిడారి తిరుపతి, కారుకూరి సత్తయ్య, అనుమాల తిరుపతి, కుంటల రాజు, మేరుగు కొమురయ్య, పోడేటి రవి, కొప్పుల సురేష్, సంకోజు తిరుమల్, మొకెనపల్లి రాజమ్మ, రామిల్లా సనిల్, ఎండీ దస్తగిరి, కొదురుపాక అనిల్, బోగే రాజయ్య, పాలితం శ్రీదర్, శివరాజం, సుధాకర్రావు, మెరుగు అశోక్, ఎర్రోళ్ల మహేష్, మోత్కూరి శేఖర్, యాగండ్ల మల్లేష్, చిలువేరి తిరుపతి, అల్లునూరి సతీష్, పుధారి రాజేందర్, గౌరు తిరుపతి,ఎట్టం తిరుపతి, నవీన్, వంశీ, రాకేష్, దిలీప్, రాజేష్, అంజి, జనార్ధన్, గుమ్ముల అజిత్, బందెల నర్సయ్య, ఈర్ల మొండయ్య, అడ్డగట్ల తిరుపతి, గాలిపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌పై కాంగ్రెస్ రాజకీయ వేధింపులకు నిరసనగా

# కోరుట్లలో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

### - సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య కోరుట్ల**

కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వేధింపులకు నిరసనగా కోరుట్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ...కేసీఆర్ సిట్ విచారణకు పిలవడం పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రాజకీయ కక్ష సాధింపు చర్య అని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన కేసీఆర్ పై పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ, ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల్లో ఎదురైన పరాభవాన్ని కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు, నోటీసులు జారీ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధమని, అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటం చేస్తాయని హెచ్చరించారు. కేసీఆర్ పై జరుగుతున్న రాజకీయ వేధింపులను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించరని, తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.ఈ నిరసన బైక్ ర్యాలీలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కొడిమ్యాలలో బీఆర్ఎస్ నిరసన

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వ హించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షతో కూడిన చర్య అని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గిరిప్రదక్షణ

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావుపేట గ్రామంలోని శ్రీ నాగపెల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సుద్ద పౌర్ణమిని పురస్కరించుకుని గిరి ప్రదక్షణ కార్యక్రమం ఆదివారం శాస్త్రోక్తంగా జరిగింది.స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను



పులమాలలతో అలంకరించిన పల్లకిలో ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామివారి నామస్మరణ చేస్తూ, భక్తి శ్రద్ధలతో కొండ చుట్టూ తిరిగి ప్రదక్షిణ పూర్తి చేశారు. భక్తుల కోలాహలంతో నరసింహ స్వామి గుట్ట ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. గిరి ప్రదక్షణ ముగించున్న అనంతరం భక్తులు కొండపైకి చేరుకొని ప్రధాన ఆలయంలో కొలువైన శ్రీ నాగపెల్లి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గిరిప్రదక్షణ సందర్భంగా ఆలయంలో కప్పారావు పేట గ్రామానికి చెందిన మంచాల విజయ–ఓదేలు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంచాల విజయ–ఓదేలు దంపతులను ఆలయ కమిటీ వారు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్,నైనాల మలారెడ్డి, బక్కశెట్టి పోచయ్య, పులి ఎల్లయ్య,బోలిశెట్టి శ్రీనివాస్, పాదం సురేష్, పిట్టల పోచయ్య, కుమ్మరి రాయమల్లు, రమేష్, భక్తులుపాల్గొన్నారు.

## ఇందిరానగర్ కాలనీలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలి

### - సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన స్థానిక తహసీల్దార్ కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందిరానగర్ కాలనీలో దాదాపు 100కు పైగా రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. ప్రతి నెల



రేషన్ బియ్యం తీసుకోవడానికి గ్రామ కేంద్రానికి రావాల్సి రావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, ఒంటరి మహిళలు ఎక్కువ దూరం బియ్యం మోసుకెళ్లడం కష్టంగా మారిందన్నారు.కాబట్టి ఇందిరానగర్ కాలనీలోనే నెలకు ఒకరోజైనా రేషన్ పంపిణీ చేపట్టాలని కోరారు. దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సర్పంచ్ తెలిపారు. ఈ వినతిపై స్పందించిన తహసీల్దార్ కిరణ్, వచ్చే నెల నుంచి ఇందిరానగర్ కాలనీలో రేషన్ బియ్యం పంపిణీ చేసేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి



# ఆంధ్రోళ్లకు తొత్తుగా మారి ఉద్యమ పటిమ తెలియని మూర్ఖుడు రేవంత్‌రెడ్డి

### - మాజీ సీఎం కేసీఆర్‌ను చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు
### - ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచింది కేసీఆర్ అని గమనించాలే
### - నిరసన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆంధ్రోళ్లకు తొత్తుగా మారి ఉద్యమ పటిమ తెలియని మూర్ఖుడు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌కు అక్రమంగా సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిర సనలో భాగంగా రామగిరి మండలం నాగేపల్లి ఎక్స్ రోడ్ నుండి సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం తెలంగాణ చౌరస్తా లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడు తూ తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధ కులు మాజీ సీఎం కేసీఆర్‌ను ఈ సమాజం, ప్రజల ముందు చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని అన్నారు. ఆనా డు సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆంధ్రావాళ్లకు తొత్తుగా మారి సంచులు మోసే రేవంత్‌రెడ్డి తెలంగాణ పోరాట పటిమ, ఉద్యమం గురించి తెలియని మూర్ఖుడు అని అన్నారు. ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా రేవంత్‌రెడ్డి దొరికిన విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు గమనించారని ఆయ న గుర్తు చేశారు. కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్ ను సమాజం ముందు చిన్నగా చూపించాలనే ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఏదో ఒక నింద మోపి దాని మీద బతుకాలనే నీచ ఆలోచనకు యావత్ తెలంగాణ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని అర్థం చేసు కుంటున్నారని, నేటి యువ ఓటర్లకు కాంగ్రెస్ నీతిని రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేయా లని పార్టీ ఆదేశిస్తే రామగిరిలో ముందుగానే గమనించి ఈ ప్రభుత్వం అనాధగా మారిందని, ప్రజల నుంచి తిరస్కరించబడిందని ముందే వాళ్లు దహనం చేయడం సంతోషంగా ఉంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ పాలనపై విసుగు చెందిన యావత్ తెలంగాణ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయని రోజులు లెక్కపె డుతున్నారని, అవకాశం వస్తే రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని సముద్రంలో కలుపాలని, కృష్ణా గోదావరిలో సాగనంపాలని ఎదురుచూస్తున్నారని



అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే వంద మంది నాయకుల్లో పది మంది తొత్తులు తప్ప మిగతా 90 మంది ఈ ప్రభుత్వాన్ని చీడనాడు తాండ్లని ఆయన గుర్తు చేశారు. పదేళ్లలో ఈ రాష్ట్రాన్ని సమాజాన్ని అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను చిల్లర నోటీ సులు ఇచ్చి ఫోన్ ట్యాంపింగ్ పేరుతో బదనాం చేస్తున్నారని, ఫోన్ ట్యాంపింగ్ ఎవరు చేస్తారో దానికి సంబంధించిన విధివిధానాలు రాజ్యాంగం లో రాసి ఉన్నా కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ముందు వరుసలో ఉండాల న్నారు. ప్రభుత్వ పనితీరుపై నిరసన తెలపడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు అని, ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపిం చవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్ర మంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శంకేశి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, టిబిజికెఎస్ ఆర్జీ-3 ఉపా ధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, నాయకులు మ్యాదర బోయిన కుమార్, కాపురబోయిన భాస్కర్, వేగోళపు మల్లయ్య, బొంకూరి పోశం, బిఆర్ఎస్ నాయకులు భారీగా పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో రెనాల్ట్ నిస్సాన్ కంపెనీ వారిచే ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎల క్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రికల్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సుమారు 50 మంది హాజరయ్యారు.రాత పరీక్ష, ఫిజికల్ ఎగ్జామినేషన్, గ్రూప్ డిస్కషన్ మరియు టెక్నికల్ ఇంటర్వ్యూ ద్వారా 28 మంది విద్యార్థులను ఎంపిక చేసు కోవడం జరిగిందని రెనాల్ట్ నిస్సాన్ కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఇందులో భాగంగా



కళాశాల చైర్మన్ ఏదవల్లి నవీన్ కుమార్ మాట్లా డుతూ తమ కళాశాలలో వంద శాతం ప్లేస్మెంట్ లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. కళా శాల డైరెక్టర్ ఏ.నవత మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని మెరూపరుచుకొని ఉద్యోగ సాధనలో ముందు వరసలో ఉండాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లా డుతూ తమ కళాశాలలో మొదటి సంవత్సరం చేరినటువంటి విద్యార్థులకు ఉద్యోగ సాధనకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించబడుతుందని దీని వలన చివరి సంవత్సరం వచ్చేసరికి, వారికి ఉద్యోగం సాధించడం ఎంతో సులువుగా ఉం టుందని పేర్కొన్నారు. కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, ఆర్షియ, రమ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మంచెరామిలో పశువైద్య శిబిరం

**సూర్య - సుల్తానాబాద్**

మండలంలోని మంచరామి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ ఉప్పు లక్ష్మి ప్రారంభించారు. పలువురు పశు వైద్యాధికా రులు పశువులకు పరీక్షించి టీకాలు వేయడంతో పాటు, వైరస్ సోకిన కుక్కలకు మాత్రలు వేసి చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలంలో జాతీయ సేవా పథకం లో భాగంగా మండ లంలోని కాసులపల్లి, నిట్టూరు, మేరపల్లి, రాఘవపూర్, పెద్ద బొంకుర్, గుర్రం పల్లి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. మండల వెటర్నరీ డాక్టర్ అఖిల్ రాజ్ ఆధ్వర్యంలో పశు వులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పం చులు గద్దల రాజశేఖర్, ఆకుల సువర్ణ శ్రీనివాస్, చామంతి, తిరుపతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసిన విజయ

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండలం బురహన్ మియా పేట్ గ్రామానికి చెందిన దుబ్బాసి విజయ అనే దళిత మహిళ జిల్లా కలెక్టర్‌కు జనవరి 20న పిర్యాదు చేసింది.ఆమె పిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం, 1999 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం గ్రామంలో మొత్తం 30 కుటుంబాలకు సర్వే నంబర్ 75లో ప్రభుత్వ భూమిని ఇంటి స్థలాలుగా కేటాయించింది. అందులో భాగంగా తన కుటుంబంలోని నలుగురికి రెండు గుంటల చొప్పున మొత్తం ఎనిమిది గుంటల భూమి కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు.అయితే, కేటాయించిన భూమిలోని రెండు గుంటల స్థలంలో ఇల్లు నిర్మించుకునేం దుకు ప్రయత్నించగా, కొందరు వ్యక్తులు అడ్డుపడుతూ ఇబ్బందులు కలిగి స్తున్నారని ఆమె ఫిర్యాదులో వెల్లడించారు. తమ కుటుంబానికి ఇతరత్రా ఎలాంటి భూములు లేవని, ప్రభుత్వం కేటాయించిన స్థలంలో గుడిసె వేసుకుని నివసించేందుకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆమె కోరారు.

## సీసీ కెమెరా పనులను పరిశీలిస్తున్న సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామం లో ప్రజలకు రక్షణ కల్పించే విధంగా సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి శరవేగంగా సిసి కెమెరాల అమర్చే పనులు జరిపిస్తున్నారు. ఆదివారం రోజు సిసి కెమెరాల పనులను సర్పంచ్ పరిశీ లించారు. పనులను మరింత త్వరగా పూర్తి చేయాలని సీసీ కెమెరా టెక్నీషియన్ రాజుకు తెలియచేసారు.



# కొండగట్టు గిరి ప్రదక్షిణలో జూలపల్లి మండల వాసులు

**సూర్య జూలపల్లి**

ఉమ్మడి తెలంగాణ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం ఉన్న కొండ చుట్టూ గత మూడు సంవత్సరాల క్రితం ప్రతి పౌర్ణమి రోజున హైదరాబాద్ చిలుకూరి బాలాజీ శివాలయ అర్చకులు సురేశ్ ఆత్మారాం ఆధ్వర్యంలో చేపట్టిన గిరిప్రదక్షిణలో భాగంగా ఆదివారం 37వ కొండగట్టు గిరి ప్రదక్షిణలో జూలపల్లి మండల వాసులు పాల్గొన్నారు. మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం కొండగట్టు గిరి ప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పాల్గొన్నారు.తమిళనాడు రాష్ట్రంలోని తిరువ న్నమలై (అరుణాచలం) గిరి ప్రదక్షిణ స్ఫూర్తిగా తీసుకొని కొండగట్టు గిరి ప్రదక్షిణ ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రసిద్ధి పొంది ప్రతి పౌర్ణమికి ప్రదక్షణ చేసే వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది గత నెల సినీ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు వచ్చిన సంద ర్భంగా గిరి ప్రదక్షణ ప్రస్తావన తీసుకురావడంతో ఆదివారం నిర్వహించిన గిరి ప్రదక్షిణ ఎన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో కిక్కిరిసిపోయింది. గిరి ప్రదక్షిణ ఉదయం కొండగట్టు దిగువన గల బస్టాండ్ సమీపంలోని ఆంజనేయస్వామి విగ్రహం నుంచి ప్రారంభమైన ప్రదక్షిణ దిగువ కొండగట్టు ఘాట్‌రోడ్డు ద్వారా తిరిగి బస్టాండ్ సమీపంలోని ఆంజనేయస్వామి విగ్రహం వరకు పూర్తవుతుంది.గిరిప్రదక్షిణలో పాల్గొన్న అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 15 నెలలుగా ప్రదక్షిణలో పాల్గొంటున్నానని కొండ చుట్టూ తిరగడం'ప్రదక్షిణ' అనే పదానికి ఒక అర్థం ఉంది. 'ప్ర' అనే అక్షరం అన్ని రకాల పాపాలను తొలగిస్తుంది; 'ద' అంటే కోరికలను తీర్చడం; 'క్షి' అంటే భవిష్యత్ జన్మల నుండి విముక్తిని సూచిస్తుంది; 'న' అంటే జ్ఞానం ద్వారా విముక్తిని ఇస్తుంది." నిజంగా, ఈ ప్రదక్షిణం ద్వారా ఒకరు పొందే ఆనందం,ఆనందాన్ని వర్ణించడం కష్టం. శరీరం అలసిపోతుంది, ఇంద్రియాలు తమ బలాన్ని కోల్పోతాయి శరీరంలోని అన్ని కార్యకలాపాలు లోపల లీనమవుతాయి. అందువలన తనను తాను మరచిపోయి ధ్యాన స్థితిలోకి రావడం సాధ్యమవుతుంది. ఒకరు నడు స్తూనే, శరీరం ఆసన స్థితిలో ఉన్నట్లుగా అనిపిస్తుంది. అందువల్ల శరీరం ఆరోగ్యంలో మెరుగుపడుతుంది. దీనితో పాటు, కొండపై అనేక రకాల ఔషధ మూలికలు ఉన్నాయి. ఆ మూలికల మీదుగా వెళ్ళే గాలి ఊపిరితిత్తులకు మంచి కలుగుతుందని ఆధ్యాత్మికంతోపాటు ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాతల్ల కాంతయ్య, తాటిపెల్లి శ్రీనివాస్,గన్ను సత్యనారాయణ రెడ్డి,నరసింహారెడ్డి,రాజిరెడ్డి,నౌండ్ల ఆగారెడ్డి,జంగం సతీష్, దండె రామ్ చరణ్ తేజ,స్వప్న,సత్యవతి, శిరీష, జ్యోతి,బొడిగె లక్ష్మణ్, దేవ సాని వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్‌ను ముట్టుకుంటే అగ్గి రాల్చుడే

**- కెసిఆర్‌ను సిట్ విచారణకు పిలవడం దురదృష్టకరం - కాంగ్రెస్ ప్రభుత్వంకు కేసులపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు**

**- రాష్ట్ర రహదారిపై ర్యాలీ, ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి**

**సూర్య చొప్పదండి**



విచారణ పేరుతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముట్టుకుంటే రాష్ట్రంలో అగ్గి రాస్తుందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం చొప్పదండి మండలంలోని కొలిమికుంట రాష్ట్ర రహదారిపై సుమారు 1000 మందితో బైక్ ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకేర శంకర్ మాట్లాడుతూ సిట్ విచారణ పేరుతో చావు నోట్లోకి పోయి తెలంగాణ తెచ్చిన కెసిఆర్ ను సిట్ విచారణకు పిలవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఎక్కడ నివాసం ఉంటాడు పోలీస్ యంత్రాంగానికి, కాంగ్రెస్ ప్రభుత్వ దద్దమ్మలకు తెలవదా అని మండిపడ్డారు. గోడలకు నోటీసులు అంటించి విచారణకు పిలవడం అవమానకరంగా భావిస్తున్నామని అన్నారు. సిట్ విచారణకు నిరసిస్తూ నియోజకవర్గంలో బైక్ ర్యాలీలు ధర్నాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణ సాధించి కెసిఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని నడిపించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని కొనియాడారు. ఈ రెండున్నర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు అబద్ధాలు అవమానాలు లొట్ట పీసు కేసులు పెడుతూ కేసీఆర్ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు నెరవేర్చక అసమర్థత పాలన చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో తుగ్లక్ తుపాకి రాముని పాలన నడుస్తుందని, ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై శ్రద్ధ పెట్టి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కెసిఆర్‌ను అవమానపరిచే విధంగా చూస్తే బిఆర్ఎస్ సైనికులు కాంగ్రెస్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మాజీ జెడ్పిటిసిలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్య -వినయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆ రెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి ,మాజీ సింగల్ విండో చైర్మన్ మునుపాల తిరుపతిరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి,రెవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు నలమచు రామకృష్ణ, మాదూరి శ్రీనివాస్,కొత్తూరి మహేష్, కొత్తూరినరేశ్, బైరి కనుకయ్య,ఎండి అజ్జు పార్టీ నాయకులు గాండ్ల లక్ష్మణ్,వెల్మ నాగిరెడ్డి, జహీర్, పెద్దెల్లి అనిల్, నరేశ్, నితీష్ రాజశేఖర్ మంద లవన్ తదితరులు పాల్గొన్నారు.

# "మున్సిపల్" ఎన్నికల్లో "బిజెపి" అభ్యర్థిని గెలిపించండి

**- కరీంనగర్ పట్టణం రేకుర్తి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**

**సూర్య రామడుగు**



కరీంనగర్ పట్టణంలో ఈ నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 20వ డివిజన్ లో డివిజన్ కన్వీనర్ గోదరి నరేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఎన్నికల ప్రచారంపై సమావేశాన్ని నిర్వహించారు. బూత్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి హాజరై అనంతరం మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగిందిఅంటే అది కేవలం కేంద్రం నుండి నరేంద్ర మోడీ ఇచ్చిన నిధులతో మాత్రమే కరీంనగర్లోని డివిజన్లో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే బిజెపి అభ్యర్థినిభారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కరీంనగర్లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్రం నుండి తీసుకొచ్చిన నిధులను బుక్లెట్ రూపంలో ప్రతి గడపగడపకు ఇందిరమ్మ కాలనీ పేరు లక్ష్మీ గణపతి కాలనీలో ప్రారంభం చేశామన్నారు. 20 డివిజన్లో ప్రతి గడపగడపకు చేర్చాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ పొన్నాల రాము ఎడమ సాయి కో కన్వీనర్ రాహుల్ నరేందర్ జాడీ రాజు బండారి శ్రావణ్ మల్లికార్జున్ ఉపేందర్ రమేష్ కొత్తపల్లి శంకర్ భాస్కరాచారి దేవజి రవీంద్ర చారి చరణ్ చందు ఐలయ్య కృష్ణమాచారి ఇస్లావత్ రవి రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై బిఆర్ఎస్ రాస్తారోకో... నిరసన

**సూర్య, శంకరపట్నం**

బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచనల మేరకు శంకరపట్నం మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో, నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గంట మైపాల్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని నాయకులు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆరు గ్యారంటీలు, 420 హామీలను విస్మరించారని, రైతులకు సకాలంలో రైతుబంధు అందించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అదే విధంగా యూరియా కొరతను నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ చర్యల వల్ల ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, నాయకులను సిట్ విచారణల పేరుతో అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నాయ కులను లక్ష్యంగా చేసుకుని కేసులు పెట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను విచారణకు రావాలని ఆదేశించి, అనంతరం అరెస్టు చేస్తామని చెప్పడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్టేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శంకరపట్నం మండలంలో పెద్ద ఎత్తున రాస్తా రోకో చేపట్టి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ జెడ్పీ టీసీ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని నాయకులు కోరారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వండి

**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 3,4,18 వార్డుల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులలో ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ బద్దుల, ఉపేంద్ర పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి రూ. 5 వేల అందజేత

**సూర్య, వీణవంక**



ఆదివారం వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన దూలం కనకయ్య గౌడ్ - మల్లమ్మ కుమారుడు దూలం నరేష్ గౌడ్ - నర్మద మల్లారెడ్డిపల్లి ఎల్లమ్మ ఆలయానికి 5,000 రూపాయలు గౌడ సంఘం కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు దూలం కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు దూలం శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి దూలం సురేష్ గౌడ్, కార్యదర్శి దూలం వెంకటేష్ గౌడ్, సభ్యులు దూలం కిరణ్ గౌడ్, దూలం రంజిత్ గౌడ్, దూలం అజయ్ గౌడ్, దూలం సురేష్ గౌడ్, దూలం విజయ్ గౌడ్, రాపర్తి రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు కోరిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. వి. నరేందర్ రెడ్డి ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో వాకర్స్‌తో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగర అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించి కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాడీ ఫ్రీజర్ అందుబాటులో ఉంచిన హనుమాన్ యూత్

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మధురానగర్ గ్రామపంచాయతీ వద్ద హనుమాన్ యూత్ చిట్టి ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ అందుబాటులో ఉంచినట్లు సభ్యులు తెలిపారు. నెల జరిగే చిట్టీ లో భాగంగా హనుమాన్ యూత్ చిట్టి ఆద్వర్యంలో బాడీ ఫ్రీజర్ కొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల భాస్కర్,యూత్ కార్యదర్శి మిట్ట నర్సయ్య, యూత్ సభ్యులు,తిరుపతి, అంజి, చందు, గవాస్కర్, అనిల్, శీను, రాజు, మల్లేశం, కరుణాకర్, వినయ్, సతీష్, మహేష్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## గోపు మల్లారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం


**- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి**

**సూర్య రామడుగు/ కరీంనగర్**



కరీంనగర్ కార్పొరేషన్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపి మలారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి అన్నారు. ఆదివారం సత్య ప్రసన్నా రెడ్డి అలుగునూరులో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కాంగ్రెస్ పార్టీ 8 వ డివిజన్అభ్యర్థి గోపు మల్లారెడ్డికి పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మల్లారెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ



డివిజన్లోని ప్రతి కాలనీలో మంచినీటి పైపులు డ్రైనేజీ వీధిలైట్లు ఇంకా తదితర సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కన్నుల పండుగగా శివ కళ్యాణం

**సూర్య జమ్మికుంట**



అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో 87వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలలో భాగముగా ఆదివారం శివపార్వతుల కళ్యాణము వైభవంగా జరిగింది.వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు మందలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టీ లైన కొండూరు కుటుంబ సభ్యులచే కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినది. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో మహా అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్‌కు
# ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**సూర్య కరీంనగర్**



మున్సిపల్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ జన్మదిన సందర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో టీఎన్జీవోల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల ప్రతినిధులు కమిషనర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, వెంకటేశ్వర స్వామి కండువా, శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. స్వామి ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉండాలని, అలాగే మీ ఆశీస్సులు మాపై ఉండాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు.అలాగే నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు, అనుక్షణం విశేష కృషి చేస్తున్న కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ గారి సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ప్రజలు-ప్రభుత్వ ఉద్యోగుల మధ్య సమన్వయ వారధిగా నిలుస్తూ, నగర అభివృద్ధికి వినూత్న నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్న కమిషనర్ నాయకత్వం అభినందనీయమని తెలిపారు. కరీంనగర్ నగరాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషి స్లాఘనీయమని, ఇలాంటి సేవలు మరింత కాలం కొనసాగించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోలు ముద్రించిన డైరీ 2026ను వారికి అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హర్మిందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రాగి శ్రీనివాస్, ఏవీ రాజేశ్వర రావు, కర్ణాకర్, నారాయణ, పూర్ణచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు 'బడ్జెట్' భరోసా - సాగు రంగానికి కేంద్రం పెద్దపీట

**సూర్య కరీంనగర్**



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పూర్తి భరోసా కల్పించేలా ఉందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 2013-14లో కేవలం 21,933 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, నేడు సుమారు ఎనిమిదింతలు పెరిగి 1.62 లక్షల కోట్లకు చేరడం శుభపరిణామం.తెలంగాణ పత్తికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రత్యేక 'టెక్స్‌టైల్ క్రాప్ మిషన్'ను ప్రకటించడం, రాష్ట్రంలో కొత్తగా క్వాలిటీ టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు పూనుకో వడం అభినందనీయం. నూనెగింజల జాతీయ మిషన్ కింద తెలంగాణలోని ఆయిల్ పామ్ తోటలకు భారీగా సబ్సిడీలు అందనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ సోయాబీన్ సాగుకు కూడా ఊతం అందనుంది. ఖమ్మం, వరంగల్ మిర్చి రైతులకు, నిజామాబాద్ పసుపు రైతులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఎగుమతి చేసుకునేలా అగ్రి ఎక్స్‌పోర్ట్ జోన్‌లకు నిధుల కేటాయింపు జరిగింది. హైదరాబాద్‌లోని ఐఐఎంఆర్ (IIMR)కు నిధుల పెంపు ద్వారా తెలంగాణ చిరుధాన్యాల 'శ్రీ అన్న' సాగులో దేశానికే దిక్సూచిగా మారనుంది. డిజిటల్ వ్యవసాయం: 60 లక్షల మంది రైతులకు డిజిటల్ నమోదు ద్వారా పట్టా రైతులతో పాటు కౌలు రైతులకు కూడా సులభంగా రుణాలు అందనున్నాయి.

# మానేరు షీప్ రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**- మానేరు షీప్ రైతు ఉత్పత్తిదారుల సంస్థలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల శిక్షణలో కంపెనీ సెక్రటరీ శ్రీచరణ్**

**- నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ**

**సూర్య కరీంనగర్**



మానేరు షీప్ రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆ కంపెనీ సెక్రటరీ శ్రీచరణ్ పిలుపునిచ్చారు.ఆదివారం కరీంనగర్ లో నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మానేరు గొర్రెల పెంపకం దారుల కంపెనీ లిమిటెడ్‌కు 10మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు,సీఈఓకు అకౌంటెంట్ కు 5రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో కంపెనీ సెక్రటరీ శ్రీచరణ్ గుప్తా రిసోర్స్ పర్సన్ గా హాజరై మాట్లాడుతూ ఈ మానేరు షీప్ రైతు ఉత్పత్తిదారుల సంస్థలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల విధులు బాధ్యతలు,సీఈఓ యొక్క విధులు బాధ్యతలు కంపెనీ సెక్షన్,8 2013యాక్ట్ ప్రకారం నాబార్డ్ యొక్క సహకారంతోని కంపెనీని రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు.ఈ కంపెనీలో 3వందల మంది మెంబర్షిప్‌ను గొర్రెల పెంపకం దారులను మెంబర్షిప్ చేయవలసి ఉన్నదని, అలాగే ప్రతి ఒక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు కంపెనీ కొరకు ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేయవలసి ఉంటుందన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంస్థ విజయవంతం కావడంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల పాత్ర చాలా కీలకమన్నారు.వీరు కేవలం రైతులు మాత్రమే కాదని,ఒక కంపెనీని నడిపే బాధ్యులు కూడా అవుతారన్నారు.బోర్డు సభ్యుల ప్రధాన విధులు,బాధ్యతలను డైరెక్టర్లకు వివరించారు. నిర్ణయాధికారం,ప్రణాళికలు,వ్యాపార దిశ, వాషిక లక్ష్యాలు పాలన నిర్వహణ సీఈవో పర్యవేక్షణ సమావేశాల నిర్వహణ, రుణాల సేకరణ ఆడిటింగ్ సభ్యుల సేవలు,సీఈఓ పర్యవేక్షణ, సమావేశాల నిర్వహణ,పారదర్శకత,ఆర్థిక నిర్వహణ, వాటా ధనం,రుణాల సేకరణ,ఆడిటింగ్,సభ్యుల సేవలు,సమాచార మార్పిడి,గిట్టుబాటు ధర, తదితర అంశాలపై డైరెక్టర్లకు సుదీర్ఘంగా సమావేశంలో వివరించారు.ఈ కార్యక్రమంలో పది మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు,సీఈవో డి రమేష్, అకౌంటెంట్,డాక్టర్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీనివాస్ రెడ్డి,సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ వీరి తో పాటు ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రమోషన్ ఇన్స్టిట్యూషన్ సీఈవో పెండ్లి సంపత్ కుమార్, జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి రాజు రిసోర్స్ పర్సన్స్,శ్రీ చరణ్ కంపెనీ సెక్రటరీ గంగాధర్,బి గిరిబాబు ఎఫ్ఈఓ ఎక్స్పర్ట్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పల్లకి , ఉయ్యాల సేవలు, సహస్ర దీపారాధన

**సూర్య కరీంనగర్**



మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం కరీంనగర్ నగునూర్ లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో ఆలయ ప్రధానార్చకులు పవన్‌కుమార్ శర్మ అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవల తోపాటు సహస్ర దీపారాధన, విశేష హారతి, పూజలను కనుల పండువగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతిలతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## అదారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చారంటూ నిరసన

**సూర్య గంగాధర**



అదారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చారంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. రోడ్డుపై బైటాయించారు.అలవికాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ అని అన్నారు.ఆ హామీలను నెరవేర్చడం చేతకాక, పరిపాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తూ..ప్రజా వృతి రేకతను తట్టుకోలేక..వారి దృష్టి మళ్లించేందుకే..కేసులతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజకీయ కక్షతో ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ అంటూ అక్రమ కేసులో నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడం సరియైంది కాదన్నారు.

## మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నేత ఏకానందం ఆర్థిక సాయం

**సూర్య తిమ్మాపూర్**



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగల సేవ ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం నిన్న మృతి చెందిన ఎస్సీ కాలనీకి చెందిన కాశిపాక వెంకటి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి మనోధైర్యం కల్పించిన ఆయన, ఆర్థిక సహాయంగా రూ.5,000 అందజేశారు.ఈ కార్యక్రమం ఓం గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, ఏకానందంకి యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాఘ పౌర్ణమి (పుష్యమి నక్షత్రం )యజ్ఞం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీనగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మాఘ పౌర్ణమి పుష్యమి నక్షత్రం యజ్ఞం ఘనంగా జరిగింది. కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి,మాదాసు ప్రణయ్ కుమార్-నాగరాణి, సాగర్-నవీన యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు,గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్,డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందశీ, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం

**సూర్య కరీంనగర్**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు అన్యాయం జరిగింది కేంద్ర ప్రభుత్వం బీసీల కొరకు ఎ కేటాయింపులు చేయడం జరిగింది. బీసీల స్కాలర్షిప్ రేయంబర్స్మెంట్ స్కీం లాంటి పథకాలు ఇలాంటివి ప్రకటించలేదు గతంలో ఉన్న నేషనల్ బీసీ కార్పొరేషన్ ఏర్పాటుపై ఎలాంటి ప్రకటన చేయలేదు మొత్తానికి జనాభాలో ఉన్న 50% బీసీలకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో అన్యాయం చేసింది.

## ఎ.ఎస్.సి పాటశాలలో సంగీత పరీక్ష నిర్వాహణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలోని SVJC గ్రూప్ ఆఫ్ స్కూల్ ఎ.ఎస్.సి. లో సంచలన సంగీతం 2 డ్యాన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రాచీన కలా కేంద్ర చండీఘర్ విశ్వవిద్యాలయం ప్రారంభిక్ పార్ట్-2 పరీక్ష ని వాగ్దేవి నృత్య పాటశాలవారు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన ఎస్వీజేసీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, వంగల, సంతోష్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ పరీక్షలో వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారు 150 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సంగీత గురువు టి.సేతురామన్ శ్వేతగారు విచ్చేసారు. ఎ.ఎస్.సి పాటశాల యాజమాన్యం సంగీతం అనేది ఒక గొప్ప అనుభూతిని కలిగించే సాధనమే అని ప్రతి విద్యార్థి తల్లితండ్రులు విద్యార్థులు తమ పిల్లలకి సంగీతం కూడా నేర్పించాలని కోరుకున్నారు.పరీక్షలో పాల్గొన్న ఎ.ఎస్.సి పాటశాల విద్యార్థులని యాజమాన్యం అభినందించారు.అలాగే సంగీతం మాస్టర్ సేతురామన్ శ్వేతగారిని శాలువతో మెమెంటోతో సత్కరించారు.

# గెలుపోటములను సహజంగా తీసుకోవాలి

## - మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్

**సూర్య, కొత్తపల్లి ;**

దాదాపు నెల రోజులనుండి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలో వొల్లాల నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో వొల్లాల చందు గౌడ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను చేపట్టారు .ఆదివారం రోజున టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మరియు ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు విన్నర్, రన్నర్ కప్పుల తో పాటు నగదు భూమతులను వారికి అందించారు. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టోర్నమెంట్ లో గెలిచిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేసి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ లు సాధించిన క్రీడాకారులకు మెమొంటో బహుకరించ చారు మ్యాచ్ విన్నర్ కి 25 వేల నగదు బహుమతి, మ్యాచ్ రన్నర్‌కి 15వేల రూపాయల నగదు బహుమతులతో పాటు కప్పులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... నెలరోజుల పాటు క్రీడాకారులకు ఎలాంటి లోటు లేకుండా .. మ్యాచ్ నిర్వహించిన వారికి ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. గెలుపుఓ టములను సహజంగా తెలుసుకోవాలని.. క్రీడాకా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేష్, కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ ఎంపీటీసీ కమల మనోహర్, బావుపేట ఉపసర్పంచ్ భూస కరుణాకర్, ఖాజీపూర్ ఉపసర్పంచ్ పంజాల రమేష్, మాజీ అర్బ న్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సురేష్ శేఖర్, టోర్నమెంట్ నిర్వాహకులు వోల్లాల నాగరా జుగౌడ్ జొన్నల మహేందర్ దొగ్గలి నరేష్ బోయిని శ్రీనివాస్ నాయకులు సుధాకర్, తిరుపతి పాల్గొన్నారు.



# కళ్యాణం... కమనీయం

## - అంగరంగ వైభవంగా గోవిందరాజుల స్వామివారి కళ్యాణ మహోత్సవం

## - స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, చందుర్తి**

సనుగుల గోవిందరాజుల స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఉదయం ... గ్రామ పురవీధుల గుండా ఉత్సవమూర్తులను పచ్చటి తోరణాలు,మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచనాల మధ్య అంగరంగ వైభవంగా ఆలయ పరిసరాలకు చేరుకోగా ఆలయ శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి గోవిందరావు-శోభాలత దంపతులు స్వామి వారికి పుస్తె మట్టెలు ముత్యాల తలంబ్రాలు సమర్పించగా ఆలయ అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు లు దర్శించుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.వేడుకలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వసతులు కల్పించారు.ఉదయం 5 గంటలకు సుప్రభాతం, ఆరు గంటలకు తోమాల సేవ,6గంటలకు అర్చన కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ,శాశ్వత చైర్మెన్ గోవిందరావు శోబలత కృష్ణారావు కవిత సర్పంచ్ లావణ్య అనిల్ ఉపసర్పంచ్ స్వామి ఆలయకమిటీ ధర్మకర్తలు ఏగోళం శ్రీనివాస్ లింగంపల్లి రాజాం జవ్వాజి నాగరాజు బొల్లిపల్లి నాగయ్య సురేందర్ రావు సనుగుల సత్యం సనుగుల భాస్కర్ రాధారావు రాజు బొల్లిపల్లి చిరంజీవి మేధాదుల గోపాల్ మాదాసు వేణు సుదర్శన్ రామిని సాయి కృష్ణ భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



# అధికారులు నిద్రపోతున్నారా...?

## - రోడ్లన్ని లారీల అడ్డాలా...? - రెడ్డిపల్లి నుండి కొండపాక వరకు 5 కిలోమీటర్ల మేర 'లారీ' దిగ్బంధనం..

**సూర్య, వీణవంక**

మానేరు నదిపై ఇసుక రీచ్‌ల అనుమతులు ఇచ్చింది ప్రజల సంక్షేమం కోసమా లేక ప్రైవేట్ వ్యక్తుల జేబులు నింపడానికా...? వీణవంక మండలంలో పరిస్థితి చూస్తుంటే సామాన్యుడి ప్రాణాల కంటే ఇసుక రవాణాకే విలువ ఎక్కువైందనిపిస్తోంది. రెడ్డిపల్లి నుండి కొండపాక వరకు దాదాపు 5 కిలోమీటర్ల మేర వందలాది లారీలు రోడ్లపైనే తిష్టవేయడం వల్ల స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ??మండలంలోని సింగిల్ లైన్ రోడ్లపై ఒకవైపు ఖాళీ లారీలు పార్కింగ్ చేయడం, మరోవైపు లోడుతో వెళ్లే లారీలు రయ్‌మంటూ దూసుకెళ్లడం వల్ల ఇతర వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూల్ బస్సులు, పిల్లలు వెళ్లే వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి.

### - అత్యవసర సేవలకు ఆటంకం...

కనీసం అంబులెన్స్ వెళ్లడానికి కూడా దారి లేని రీతిలో లారీల వరుసలు ఉంటున్నాయి.



?దుమ్ము, ధూళితో లారీలు వెళ్తున్నప్పుడు లేస్తున్న దుమ్ము కారణంగా స్థానికులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు.

### - ప్రశ్నిస్తే బెదిరింపులా...?

రీచ్ నిర్వాహకుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. రోడ్లపై అడ్డగోలుగా వాహనాలు నిలిపి వేయడమే కాకుండా, ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగడం వారి అరాచకత్వానికి నిదర్శనం. ఇప్పటికే చిన్నపాటి ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. రేపు ఏదైనా భారీ ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవిస్తే, దానికి బాధ్యులు ఎవరు...? పర్మిట్లు ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులా... లేక కళ్లున్నా చూడలేని పోలీసు వ్యవస్థా...?? "అధికారులారా... ప్రజల సహనాన్ని పరీక్షించకండి... ఇసుక మాఫియా ప్రయోజనాల కంటే సామాన్యుడి భద్రత ముఖ్యం అని, తక్షణమే ఈ పార్కింగ్ సమస్యను పరిష్కరించకపోతే, స్థానిక ప్రజలతో కలిసి రోడ్ల పైనే వంటా వార్పు చేపట్టి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతాం అని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు. ?ఇప్పుడు ఉన్నతాధికారులు స్పందిస్తారా...? లేక ఏదైనా పెద్ద అనర్థం జరిగే వరకు మౌనంగా ఉంటారా...? అనేది వేచి చూడాలి.

# 'ఖని' సమ్మక్క-సారలమ్మ జాతర ఆదాయం రూ.57.74 లక్షలు

**సూర్య-గోదావరిఖని:**



పట్టణ శివారులోని పవిత్ర గోదావరి నది ఒడ్డున మూడు రోజులపాటు జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతర లో భక్తులు హుండీలో వేసిన రూ.31,26,324, వేలంపాట ద్వారా రూ.19,89,000, టికెట్ల ద్వారా రూ.6,59,560, మొత్తం రూ.57,74,884 ఆదాయం వచ్చినట్లు ఎండోమెంట్ అధికారి సుప్రియ తెలిపారు. అదేవిధంగా బంగారం రెండు గ్రాముల 900 మిల్లి గ్రాములు, వెండి 7 వందల తొంబై ఎనిమిది గ్రాములు భక్తులు హుండీలో వేసినట్లు పేర్కొన్నారు. గత జాతర కంటే ఈసారి రూ.8,86,195 ఆదాయం ఎక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని సింగరేణి బి-గెస్ట్ హౌస్ పక్కన సారలమ్మ గుడి ఆవరణంలో ఉండి లెక్కింపు కార్యక్రమం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎండోమెంట్ అధికారి సుప్రియ, రామగుండం డిప్యూటీ తాహసిల్దార్ లక్ష్మి, జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఈఓ కాంత రెడ్డి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది.

# రాజకీయ కక్షతోనే సిట్ నోటీసులు

## - హుజురాబాద్ లో భారీ బైక్ ర్యాలీ

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ బాపూజీగా ప్రజల గుండెల్లో నిలిచిన కేసీఆర్‌కు రాజకీయ కక్షతోనే సిట్ నోటీసులు పంపారని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం కేసిఆర్ కు సిట్ నోటీసులు పంపడానికి నిరసిస్తూ హుజురాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హుజురాబాద్ పట్టణ సమీపంలోని సిర్సపల్లి క్రాస్ రోడ్ నుంచి శాలపల్లి - ఇందిరానగర్, రంగాపూర్, గొల్లపల్లి, రాజపల్లి, చెల్పూర్ గ్రామాల మీదుగా జరిగింది. ర్యాలీ లో పాల్గొన్న గులాబీ సైనికులు జై తెలంగాణ.... జై కేసిఆర్... సీఎం డౌన్ డౌన్... నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడం హేయమైన, రాజకీయ కక్షతో చేసిన చర్యగా తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ఎలాంటి అక్రమాలు లేవని, ప్రజలే ఆయనకు అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ఎన్నికల ఇంచార్జి భూపతి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నల్లని బొగ్గు నెలలో....

# కలర్ ఫుల్ కాగిత పూల చెట్టు

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్‌లో కాగిత పూల చెట్లు ఉద్యోగులను ఆకట్టుకుంటున్నాయి. నల్లని బొగ్గు నెలలో కలర్ ఫుల్ కాగిత పూల చెట్లు ఉద్యోగులను ఆకర్షిస్తున్నాయి. ఉద్యోగుల ఆ ప్రాంతంలో కొద్ది సేపు సేద తీరుతున్నారు. ఉద్యోగులు ఈ ప్రాంతంలో సెల్ఫీలు దిగుతున్నారు.

- పివిరావు, సూర్య, సెంటినరీ కాలనీ

# కెసిఆర్ కు 'సిట్' నోటీసులపై భగ్గుమన్న సిరిసిల్ల

## - జిల్లావ్యాప్తంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం - సిరిసిల్లలో బైక్ ర్యాలీ, ధర్నా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఫోన్ టాపింగ్ కేసులో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు మిన్నంటాయి. పార్టీ అధినేతపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాయి.సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే కెసిఆర్ కు



నోటీసులు ఇచ్చారని నాయకులు మండిపడ్డారు.

**- జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ**

సిరిసిల్ల పట్టణంలో జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. పట్టణంలోని రగుడు చౌరస్తా వద్ద తొలుత సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం, బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ నేతన్న విగ్రహం వద్దకు చేరుకోగానే కార్యకర్తలు మరోసారి సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ సంఖ్యలో చేరుకున్న పార్టీ నాయకులు బైఠాయించి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ తుల ఉమ మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే అది కేవలం ఒక వ్యక్తికి ఇచ్చిన నోటీసు



కాదని, యావత్ తెలంగాణ సమాజాన్ని అవవ ూనించడమేనన్నారు. బిఅరెస్ ను రాజకీయంగా ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి చీకటి రాజకీయాలకు పాల్పడుతోందని వారు ధ్వజమెత్తారు. ఈ ఆందోళనలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, టిఆర్ఎస్వి నాయకులు సబ్బని హరీష్ లతోపాటు స్థానిక మాజీ కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. పోలీసులు ఎక్కడికక్కడ బందోబస్తు నిర్వహించినప్పటికీ, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి గులాబీ జెండాలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలును సన్మానించిన సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కొండు ప్రశాంతరాణి ఉపాధ్యాయురాలు గా పదవి విరమణ పొందగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. ఇటీవల జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ గా చందనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఓఏ కొండు రవీందర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కొప్పుల అనిత-రవీందర్ రావు, ఉపాధి ఏపీవో పల్లె మంజుల-తిరుమలరావు, పల్లె అమర పాల్గొన్నారు.

## రెండో విడత సర్పంచ్ లకు...శిక్షణ తరగతులు వాయిదా

**- మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా...- డీపీవో వీరబుచ్చయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా రెండో విడత సర్పంచ్ లకు శిక్షణ తరగతులు వాయిదా వేశామని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య తెలిపారు. ఈ నెల 04వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రెండో విడతలో ధర్మారం(29), మంథని(35), అంతర్గం(15), ఎలిగేడు(12), జూలపల్లి(13), రామగిరి(15), ముత్తారం(15) సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. కాగా ఈ రెండో విడత శిక్షణ తరగతుల తేదీలను మున్సిపల్ ఎన్నికల తర్వాత జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రకటిస్తారని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**సూర్య చందుర్తి**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై రాష్ట్ర ప్రభుత్వం మోపిన సీట్ విచారణకు నిరసనగా చందుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల ఎల్లయ్య ఆధ్వర్యంలో మండలంలోని దేవుని తండా జోగాపూర్, రామారావు పల్లె లింగంపేట కట్ట లింగంపేట రామన్నపేట ఆసిరెడ్డి పల్లె నర్సింగాపూర్ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను మండల టిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం రోజున దహనం చేశారు ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ పోతరాజు భారతి నాగేశం జోగాపూర్ సర్పంచ్ సహనాజ్ సమీర్ మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ కు సిట్ నోటీసులపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

**- ప్రధాన కూడలి వద్ద నిరసన సీఎం దిష్టిబొమ్మ దగ్ధం**

**సూర్య రుద్రంగి**



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వంలో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని ఇందిరాచౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాలతో నాయకులతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరుపారాణి - మహేష్, నాయకులు నల్ల కండువాలతో కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ దేశంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో పాలన చేతకాక ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలును తుంగలో తొక్కుతూ ప్రశ్నించే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభత్వానికి భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ అవలంబిస్తూ అక్రమ కేసులు పెడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, కంటె రెడ్డి, బోయిని చంద్రయ్య, నాగులపెల్లి రవి, అల్లూరి గంగారెడ్డి, కొడిగంటి శ్యామ్, అంబటి రాములు, దయ్యాల పెద్దులు, ఏనుగు రాజు, సింగారపు గంగారెడ్డి, మల్లయ్య, విజయ్, నరేంధర్, శంకర్లతో పాటు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో నూతన నియామకాలు

**- మండల ప్రధాన కార్యదర్శి మల్యాల రాజయ్య**

**- ముత్తారం గ్రామ కమిటీ అధ్యక్షుడు కోల విజయ్**

**సూర్య, ముత్తారం**



ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య, ముత్తారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోల విజయ్ నియమితులయ్యారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు వీరి నియామకాలు ఆదివారం జరిగినట్లు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని వారు సూచించారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు రాజయ్య, విజయ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, పెద్దనాన్న దొడ్డ రాజయ్య, అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇటీవల పరమపదించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసిన ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, అడవి శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దేశిని రాజేశం, ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి, వార్డు సభ్యులు దామ మదన్, తుమ్మల సదయ్య, మార్త మహేందర్, సాదా స్వామి, కోమలత, కాంగ్రెస్ నాయకులు తోడేటి శశి కుమార్, గట్టు సదయ్య, నాంసాని సదయ్య, భూపెల్లి సుదర్శన్, మారుపాక మధుకర్, లక్కం రాజు, రామ్ రాజయ్య, కలవైన సదయ్య, బందెల మల్లయ్య, మూగ రాజేశం, పొలం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ముత్తారం ప్రధాన రహదారిపై పారుతున్న సాగునీరు

- ప్రమాదపు అంచున వాహనదారులు

సూర్య, ముత్తారం

ముత్తారం ప్రధాన రహదారిపై పారుతున్న సాగునీరు. ముత్తారం - బేగంపేట ప్రధాన రహదారిపై ప్రయాణం ఇప్పుడు సాహసంగా మారింది. ముఖ్యంగా మచ్చుపేట, మైదంబండ గ్రామాల మధ్య పంట పొలాలకు మళ్లించే సాగునీరు నేరుగా ప్రధాన రహదారిపైకి వచ్చి చేరుతోంది. దీనివల్ల రహదారిపై నీరు నిలిచిపోతుంది. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఉన్న పొగమంచు కారణంగా రోడ్డు సరిగ్గా కనిపించకపోవడం, దానికి తోడు ఈ నీటి ప్రవాహం వాహనదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, రోడ్డుపైకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ముత్తారం ప్రధాన రహదారిపై నీటి నిలిపివేత

**- ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ చొరవ**

**సూర్య, ముత్తారం**



ముత్తారం - బేగంపేట ప్రధాన రహదారిపై సాగునీరు పారుతూ వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు తక్షణ స్పందన లభించింది.

సూర్య ఎఫెక్ట్

మచ్చుపేట - మైదంబండ గ్రామాల మధ్య పంట పొలాల నీరు రోడ్డుపైకి చేరి బురదమయంగా మారిన విషయంపై ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.రోడ్డుపై నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తించిన ఆయన, వెంటనే సంబంధిత సిబ్బందితో కలిసి రోడ్డుపైకి నీరు రాకుండా తగిన చర్యలు చేపట్టారు. ప్రవాహాన్ని అడ్డుకుని నీరు పక్కకు వెళ్లేలా ఏర్పాట్లు చేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యపై వార్త ప్రచురించినందుకు సూర్య దినపత్రికకు, సమస్యపై వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించిన ఉప సర్పంచ్ రాకేష్‌ను స్థానికులు, ప్రయాణికులు అభినందిస్తున్నారు.

## పెన్షనర్లకు మళ్ళీ నిరాశ..

**- హరి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు, తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గత తొమ్మిదేళ్లుగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వకుండా 2026-2027 బడ్జెట్ నిరాశాపర్చింది. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఆదాయపు పన్ను పరిమితిని కనీసం రూ. 15 లక్షలవరకు అయినా పెంచలేదు.గతంలో ఎంత పరిమితి ఉందో అంతే ఉంచడం శోచనీయం కుటుంబ పెన్షన్ పై మాత్రమే మినహాయింపును రూ. 25,000 నుంచి రూ. 40,000 కు పెంచి కొంచెం ఊరట నిచ్చింది.

## గ్రామాలలో ఘనంగా జాతర ఉత్సవాలు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జాతర ఉత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.మండలంలోని తాండ్రియాల శ్రీ శ్రీదేవి - భూ దేవి సమేత వేంకటేశ్వర స్వామి, కళికోట, పోతారం గ్రామాల్లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర లు ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఆది శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి లక్ష్మి నరసింహా రావు లు వేరువేరుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వారిని ఆలయ నిర్వాహకులు ఘనంగా ఆహ్వానించి శాలువ లతో సన్మానించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు జంగ శివాని - రంజిత్, ధర్మ పురి స్వప్న - జలంధర్,రామిళ్ల రమేష్, కాంగ్రెస్, బిజెపి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , భక్తులు పాల్గొన్నారు.

# చట్టానికి కేసీఆర్ అతిథుడు కాదు , విచారణకు హాజరు కావాల్సిందే

## - సీఎం దిష్టిబొమ్మ దగ్ధం ప్రజాస్వామ్యానికి అవమానం

## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఘాటు విమర్శలు

**సూర్య కోనరావుపేట**

చట్టం ముందు అందరూ సమానమేనని, పదవులు, హోదాలు ఎవరినీ రక్షించవని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఫాష స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న అమానుష చర్యగా ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ...పదేళ్ల కేసీఆర్ పాలన తెలంగాణకు శాపంగా మారిందని మండిపడ్డారు. మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, లక్షల



కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్క చుక్క నీరు కూడా రైతుకు ఇవ్వలేకపోయిందని ఘాటుగా విమర్శించారు. కాంట్రాక్టర్ల లాభాల కోసమే కాళేశ్వరం నిర్మాణం జరిగిందని, రాష్ట్రంలో కీలక నాయకులు, ఉన్నతాధికారులు, మీడియా, సెలబ్రిటీల ఫోన్లను ట్యాపింగ్ చేసి భయాందోళనలకు గురిచేశారని ఆరోపించారు. అక్రమాలు, అవినీతి, అధికార దుర్వినియోగమే కేసీఆర్ పాలనకు గుర్తింపుగా మారాయని అన్నారు. సిట్ విచారణ చట్టబద్ధమైన ప్రక్రియేనని, మొన్న కేటీఆర్, నిన్న హరీష్ రావు, నేడు కేసీఆర్‌ను పిలవడంలో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని స్పష్టం చేశారు. దీనిని రాష్ట్రానికి అన్యాయం జరిగినట్లు చిత్రీకరిస్తూ సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం బీఆర్ఎస్ పార్టీ నిస్సహాయతకు నిదర్శనమన్నారు. తెలంగాణను కేసీఆర్ తెచ్చినట్టు బీఆర్ఎస్ ప్రచారం చేస్తోందని, కానీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ అన్న సత్యాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఫిరోజ్ ఫాష స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండ నర్సయ్య యాదవ్, మార్కెట్ డైరెక్టర్ లింబయ్య,కాంగ్రెస్ నాయకులు కర్రోళ్ల భాస్కర్, నాలుక సత్యం,బొర్ర రవీందర్, గోపాల్, చారి, శోభన్,బండి ప్రభాకర్, అంబటి శేఖర్, వంకాయల ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు లో బీఆర్ఎస్ నేతల ధర్నా

### - కేసీఆర్‌పై వేధింపులకు వ్యతిరేకంగా అంబేద్కర్ చౌక్‌లో నిరసన

**సూర్య - ఎలిగేడు**



మాజీ ముఖ్యమంత్రి, బీ ఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వేధింపులకు వ్యతిరేకంగా ఆదివారం ఎలిగేడు అంబేద్కర్ చౌక్‌లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఖరికి నిరసన తెలిపారు. ఎలిగేడు పోలీసులు సమాచారం అందుకొని నిరసన తెలియజేస్తున్న బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు మోపుతూ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ఎండగడతామని ఆయన హెచ్చరించారు.ఈ ధర్నాలో సుల్తాన్‌పూర్ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, తానిపర్తి రమేష్ రావు, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తానిపర్తి మోహన్ రావు, మాజీ సర్పంచ్ రాచర్ల కొండయ్యతో పాటు న్యాతరి పోచయ్య, బద్దం తిరుపతి రెడ్డి, బాసంపల్లి వినోద్, కవ్వంపల్లి శ్రీనివాస్, నారాయణ, సంపత్, బోయిని సతీష్, బింగి రాజు, అడ్డగుంట ప్రదీప్, కవ్వంపల్లి సాయినాథ్, బుసారపు రమేష్, యాసల రాములు, మల్లేశం , గోష్కి అక్షయ్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

### - అభిషేకం, కలశ పూజ, చండీ హోమం నిర్వహణ

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ సందర్భంగా దేవాలయంలోని మూల విగ్రహాలకు అభిషేకం, కలశ పూజ, చండీ హోమం వంటి కార్యక్రమాలను పణిశర్మ అయ్యగారు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. మాఘ పౌర్ణమి వేడుకలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.
ఈ పూజా కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, పీఈటీ వెంకటేష్‌తో పాటు పలువురు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు.



## కేసీఆర్ పై సిట్ విచారణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ రాస్తారోకో

**సూర్య ఎండపల్లి**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కక్ష సాధింపు చర్యతోనే సిట్ నోటీసులు పంపించిందని ఆరోపిస్తూ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్,నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపులకు పాల్పడు తోందని అందులో భాగంగానే కేసీఆర్ కు ఫోన్ టాపింగ్ కేసులో సీట్ నోటీసులు పంపించిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో రాజారంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం శానబండ సర్పంచ్ గాడం భాస్కర్,ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి,తెలంగాణ ఉద్యమ కారులు పడిడం వెంకన్న, పడిదం నారాయణ, మండల బిఆర్ఎస్ నాయకులు,భారత రాజు,బాబారావు, ఉప్పు రాజయ్య, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## "మెప్పు" కోసమేనా బిఆర్ఎస్ "రాస్తారోకో"?..

### - "మూడు" నిమిషాల్లో"ముచ్చట"గా ముగింపు...

### - "ఇదేం రాస్తారోకో" అంటున్న ప్రజలు..

**సూర్య రామడుగు**



తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్రం సిద్ధించడానికి తెలంగాణ జాతిపిత ముద్దుబిడ్డగా కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీట్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టాలని పిలుపునిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు సంతోష్ కుమార్ తో పాటు కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలు ఆందోళనలో ఉన్నారు... కాగా సీట్ అధికార యంత్రాంగం కేసీఆర్ కు నోటీసులు పంపిస్తూ ఇంటి గోడకు అంటించి వెళ్లడం సిట్ బృందానికి విచారణకు సహకరించాలని రెండో దఫా పిలవడం గమనార్హం. కానీ ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ కొనసాగుతుంది. కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో ఆదివారం చేపట్టిన రాస్తారోకో కొద్దిమంది పార్టీ కార్యకర్తలతో కేవలం ఫోటోలకు ఫోజులు ఇచ్చి కేవలం కొన్ని నిమిషాల లోపే రాస్తారోకోను ముగించేశారు.. దీంతో అక్కడ ఉన్న స్థానికులు ప్రతిపక్ష హోదాలో నిమిషాల లేపు రాస్తారోకో చేపట్టడం ఏంటని చర్చించుకోవడం గమనార్హం.. ఈ రాస్తారోకోకు చారానవంతు హాజరైతే బారాన వంతు ముఖ్య నాయకులు కార్యకర్తలు గైర్హాజరవడం కోసమెరుపు. ప్రతిపక్ష పార్టీగానాయకులు రాస్తారోకోలకు నిరసనలకు హాజరవుతూ ఫోటోలకు ఫోజులిచ్చి రెండు మూడు నిమిషాలలోపు నినాదాలతో ముగింపు చేయడంతో ఇక ప్రజల తరఫున పోరాటం ఎక్కడ అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.. ఈ రాస్తారోకోలో ముఖ్య నాయకులు మాత్రం పాల్గొనలేదు.. దీంతో మెప్పు కోసమేనా అన్నట్లు రాస్తారోకో చేపట్టారని స్థానికులు గుసగుసలాడుకొనడం కోస మెరుపు.

## కాషాయ జెండా ఎగరవేయడానికి అనుకూల పరిణామాలు

### - మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

**సూర్య, వేములవాడ**



బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ రాజన్న క్షేత్రంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు కాషాయ జెండా ఎగరవేయడానికి అనుకూలంగా కనిపిస్తున్నాయన్నారు. మోడీ రాజన్న దర్శనం చేసుకున్న క్షేత్రం కావున పట్టణ ప్రజలందరూ పెద్ద ఎత్తున బిజెపి బల పరిచిన అభ్యర్థులను కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి అందరిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు గోపి, ప్రతాప రామకృష్ణ, లింగంపల్లి శంకర్, సిరికొండ శ్రీనివాస్, బండ బండ మల్లేశం, వైభవ్, బాలరాజు, కృష్ణస్వామి, సత్తయ్య, 28 వార్డుల బిజెపి బలపరిచిన అభ్యర్థులు, కార్యకర్తలు, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయికి కోటి పుష్పార్చన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ విషు శర్మ చే శ్రీ షిరిడి సాయిబాబా కు అందమైన పలు రకాల పుష్పాలతో భక్తుల స్వహస్తాల మీదుగా కోటి పుష్పార్చన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం బాబా వారికి హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మార కైలాసం, ఒద్దినేని పురుషోత్తం, కడాలి రామ కృష్ణ, కళాశ్రీ గుండేటి రాజు, తవుటు రాం చంద్రం, ఆలయ పూజారులు గుండయ్య, నీరజ్ పండిథ్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర దాత సంస్మరణ సభ

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన తీకుట్ల లక్ష్మీ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా నేత్ర దానం చేశారు. వారి సంస్మరణ సభ ఆదివారం వారి స్వగృహం లో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సదయ్య గౌడ్ అన్ని దానాల్లోకి కన్నా నేత్ర దానం మిన్న అని, నేత్ర దాత కుటుంబ సభ్యులను అభినందించారు. కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహాదారు దేవి లక్ష్మీనర్సయ్య, జాయింట్ సెక్రటరీ సురేష్ లు అవయవ దానం చేయడం వలన మనం మరణించి జీవించడం జరుగుతుందని, స్ఫూర్తి దాయక నిర్ణయం తీసుకున్న భర్త మొగిలి, కుమారులు--కోడళ్లు వెంకటేష్--సతీశ్వన, రాహుల్--ప్రవళిక, కూతురు--అల్లుడు అనిత--ఆదిత్య లకు అభినందన సర్టిఫికెట్‌ను అందజేశారు. నేత్ర దాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు , నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మ చారి, కే.ఎస్. వాసు, అనంత రాములు, కవిత, గంద్ర వెంకటరమణ తదితరులు అభినందించారు. ఈ సంస్మరణ సభలో లక్ష్మీనారాయణ, కుక్క చంద్రమౌళి, మల్యాల తిరుపతి, మట్ట శంకర్, అంజయ్య, కన్నాల వార్డ్ మెంబర్ బుజ్జక్క, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## గోగుల గుట్ట పరిధిలో నంది రూపంలో..శివుని ఆనవాలు..

**సూర్య బోయినపల్లి..**



మండలంలోని మల్కాపూర్ గ్రామంలోని గోగుల గుట్ట పరిధిలో నంది రూపంలో ఉన్న విగ్రహ ప్రతిమలు ప్రత్యక్షమయ్యాయి. మల్కాపూర్ గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనిలో భాగంగా, ఆ ప్రాంతంలో పనిచేస్తున్న సందర్భంలో నంది విగ్రహ ప్రతిమలు, శివుని ఆనవాలు కనబడడంతో ప్రజలంతా ఆనందోత్సర్యాలతో భక్తి పరవశంలో మునిగిపోయారు.
ఆ ప్రదేశంలో ఆలయ నిర్మాణం చేసి పూజలు నిర్వహించాలని ప్రజలంతా ఉత్సాహంగా ఉన్నారు.

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ప్రారంభం

**సూర్య కరీంనగర్**

ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన మరియు ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రమైన రజిని ఫెర్టిలిటీ సెంటర్లో శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది దానిలో భాగంగా ఈ రోజు రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డాక్టర్ బంగారి స్వామి గారు మరియు వారి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని గారు జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని గారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఈ ఉచిత ఇన్ఫర్టిలైటీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని క్యాంప్ కి వచ్చే వారి సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూ పోతుందని తద్వారా మనలో ఇన్ఫెర్టిలైటీ సమస్య ఏవిధంగా పెరుగుతుందో గమనించాలని, దీనికి మనందరం ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా అధిగమించాలని, సరైన ఆరోగ్యకరమైన ఆహారం, రోజూ వ్యాయామం చేయడం, చెడు అలవాట్లైన మద్యం, పొగాకులకు దూరంగా ఉండడం చేయాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం 1/02/2026 నుండి 28/02/2026 వరకు నిర్వహిస్తున్నామని, దీనిలో నమోదు



చేసుకున్న వారినుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా ×ఎఖీ చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా గత 5 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి ప్రో.డా.బంగారి స్వామి గారు మాట్లాడుతూ తన తల్లిగారైన కీ.శే.బంగారి లక్ష్మి గారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని దాంట్లో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేస్తామని అన్నారు. చిన్నతనంలోనే మేము తండ్రిని కోల్పోయినా కూడా మా అందరినీ ఉన్నత విద్య వంతుల్ని చేయడంలో మా తల్లిగారి పాత్ర మరువలేనిది అని,మాకు మంచి విలువలతో కూడిన విద్యా బుద్ధులను మాకు నేర్పించడం ఆమె చలవే అని అన్నారు. మా జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితం అని అన్నారు, వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయని అన్నారు. రాబోయే నెలలో ఉచిత రోబోటిక్ కీలు మార్పిడి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని అందులోనుండి సుమారు 15 మంది అర్హులైన నిరుపేద పేషెంట్లను గుర్తించి డ్రా ద్వారా వారికి పూర్తి ఉచితంగా కీలు మార్పిడి వైద్య చికిత్సను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ గుండె వైద్య నిపుణులు డా.సురేష్ కుమార్, ఎంబ్రియలాజిస్ట్ డా. రాజేందర్, స్త్రీల వైద్య నిపుణులు డా. ఫర్హానాజ్, డా.మౌనిక, డా.సాయిశ్రీ, డా.సౌఖ్య, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ బయో మెడికల్ ఇంజనీర్ రతన్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది మరియు మొదటి రోజు శిబిరానికి వచ్చిన సుమారు 120 మంది పేషెంట్లు పాల్గొన్నారు.

# కెసిఆర్ విచారణకు పిలవడం కక్ష పూరిత ధోరణికి నిదర్శనం.

## - బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్గం

**సూర్య,ఇల్లంతకుంట**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారణకు పిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష పూరత ధోరణికి నిదర్శనం అని జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బి ఆర్ ఏస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహా రెడ్డి,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో, గాలిపల్లి గ్రామంలో ప్రధాన కూడలి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను తెచ్చి గత పది సంవత్సరాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోయిన, ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం కక్ష సాధింపేనన్నారు. తెలంగాణ సాధించినందుకా నోటీసులు? సాధించిన



తెలంగాణ ను అభివృద్ధి చేసినందుకా నోటీసులు ?సంక్షేమ పథకాలు గడప గడపకు చేర్చినందుకు నోటీసులా? రైతుబంధు ఇచ్చినందుకు నోటీసులా?ప్రాజెక్టు లు కట్టి నీళ్లు ఇచ్చినందుకు నోటీసులా? అని తీవ్రస్థాయిలో ధ్వజం ఎత్తారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, మాజీ పాక్స్ వైస్ చైర్మన్ గౌడుగు తిరుపతి, సర్పంచులు పట్నం అశ్విని -శ్రీనివాస్, కముటం లావణ్య -రాములు,వికృతి స్నేహ-లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ కెవిఎన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లుగారి దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ సావనపల్లి అనిల్, అరె కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ లు సాదుల్, ప్రశాంత్, ఏ ఎం సి మాజీ డైరెక్టర్ రాగటి రమేష్,ఉపసర్పంచ్ బండారి నరేష్, వార్డు మెంబర్లు కొట్టె వెంకన్న, తిరుపతిరెడ్డి,మల్యాల శేఖర్, తోడేటిసతీష్,నవీన్, రాజేందర్ ,బర్ల రమేష్ నాయకులు పండుగ వేణు, చిలువెరీ బాలాజీ, కృష్ణా రెడ్డి, తిరుపతి రెడ్డి, దమ్మని మధు, చదువల పర్శరాము,కదురు శేఖర్, బండారి మహేష్, ఆకుల తిరుపతి, మల్లేశం, దయ్యాల మధు, గుండా అనిల్, ప్రేమ్, జంగిటి ప్రశాంత్, ఒగ్గు రామకృష్ణ, ప్రణయ్, స్వామి ,వెంకటేష్,పిల్లి వేణు, అయ్యన్నగారి మైపాల్ రెడ్డి, ఇట్టేడి రవీందర్ రెడ్డి, సుదగోని శ్రీనివాస్ గౌడ్, ఏంద్ర కిషన్, కుంభం రాజు, గౌడ సంతోష్, వర్కోలు సంతోష్, పిల్లి లక్ష్మణ్, శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో కెసిఆర్, కేటీఆర్ల దిష్టిబొమ్మలు దగ్ధం

## - ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదు

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్

**సూర్య గంభీరావుపేట**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు హమీద్ హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు బిఆర్ఎస్ శ్రేణులు దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ..ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారిపై కెసిఆర్ కేటీఆర్ ల దిష్టిబొమ్మ లు కాంగ్రెస్ నాయకులతో కలిసి దగ్ధం చేశారు.బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదని బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏడబోయిన ప్రభాకర్, ఓరగంటి నరసింహులు , మహేందర్ స్వామిలతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శతాధిక వృద్ధురాలు కడవేర్ల వీరమ్మ మృతి

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడ్ మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కడవేర్ల వీరమ్మ (107) మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వీరమ్మ శుక్రవారం రాత్రి ఆమే స్వగృహంలో కన్నుమూశారు. వీరమ్మ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగి పోయారు. 107 సంవత్సరాలు జీవించిన వీరమ్మకు దాదాపు వంద మందికి పైగా మనుమళ్లు, మనుమరాళ్లు, ముని మనుమళ్లు, ముని మనుమరాళ్లు, కుటుంబసభ్యులతో కలిపి వీరమ్మ కు బలగం ఉంది. ఈ సందర్భంగా ఆమె కుమారులు కడవేర్ల వెంకటయ్య, కడవేర్ల వైకుంటం, అల్లుడు పర్శ శంకరయ్య, మనుమళ్లు కడవేర్ల రవీందర్ , కడవేర్ల లింగమూర్తి, రామ్మూర్తి, శంకర్ , సతీష్, శ్రీనివాస్, కామని సురేష్, ఆడెపు శంకర్, సామల రాజేంద్ర ప్రసాద్ , ఇప్పకాయల చంద్రమౌళి, సిరిపురం రాఘవులు, గున్నాల కనకయ్య లతో పాటు పలువురు కుటుంబ సభ్యులు వీరమ్మ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గుండేటి సదయ్య సేవలు మరువలేనివి.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి స్వర్గీయ గుండేటి సదయ్య 11వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాత్రి అనక పగలనుక ఎప్పుడు ప్రజలకు ఏ ఆపద వచ్చిన సద్దన్న అండగా నిలిచేవారని ఆయన సోదరుడు పెద్దపెల్లి మార్కెట్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ సైతం ప్రజలకు అనునిత్యం అండగా నిలుస్తున్నాడని సద్దన్న అడుగుజాడల్లో పైనేస్తూ ప్రజల మనలను పొందుతున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. స్వర్గీయ గుండేటి సదయ్య గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన సమాధి వద్ద గ్రామ ప్రజలు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎడవల్లి జయపాల్ రెడ్డి , గుండేటి మొండయ్య, మకోటి ఓదెలు , శంకర్ , శ్రీను , ముద్దల మహేందర్ , గుండేటి అనిల్ , లక్మయ్య , మధు , గుండేటి రాహుల్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సేవా సంఘం.. అధ్యక్షులుగా సింగరి రమేష్..

**సూర్య బోయినపల్లి..**



మండలములో తడగొండ శ్రీ రాజరాజేశ్వర మున్నూరుకాపు సేవా సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సింగరి రమేష్, అధ్యక్షులు రేండ్ల కనకయ్య , ఉపాధ్యక్షులుగా చిందం తిరుపతి , పొన్నం రాంబాబు , ప్రధాన కార్యదర్శిగా ముధాం శ్రీనివాస్ ,క్యాషియర్ గా చేపూరి మహిపాల్ ,రైటర్ గా బొడ్డు రమేష్ , సంయుక్త కార్యదర్శిగా ఆకుల జలంధర్ , కార్యవర్గ సభ్యులుగా బుర్ర బాలయ్య , రేండ్ల లచ్చయ్య ,తోట లచ్చయ్య ,చల్ల లచ్చయ్య ,చేపూరి రమేష్ ఎన్నికయ్యారు..ఇట్టి నూతన పాలక వర్గ సభ్యులను సన్మానించిన మాజీ సర్పంచ్ చిందం రమేష్ , మున్నూరుకాపు మాజీ అధ్యక్షులు బుర్ర రాజు,మున్నూరు కాపు మాజీ అధ్యక్షులు కుల సంఘ సభ్యుల పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారులు నియమ, నిబంధనలు పాటించాలి

## - కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ శ్రీ ఆది వరాహ స్వామి కమాన్ వద్ద ఆ దారి గుండా వెళ్లే వాహనాలను ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఎన్నో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ కొట్టే ప్రసాద్ అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత పాటించినప్పుడే వాహనాలు ప్రమాదాలకు గురి కావని అన్నారు. ప్రమాదాలకు కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం అతి వేగంగా వెళ్లడం ముఖ్య కారణమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని, అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. చాలా మంది రోడ్డు భద్రత పాటించడం లేదని దీంతో ఎదురుగా వచ్చే వారికి సైతం ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకర మని సూచించారు. తమపై కుటుంబ సభ్యులు ఎంతో ఆధారపడి ఉంటా రని వాహనంపై వెళ్లేటప్పుడు తగు సూచనలు పాటించి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ సేవలు గణనీయం

## - ఏడీఈ వంగల, ఏఈ కోరండ్ల

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని సబ్‌డివిజన్ పరిధిలోని రామగిరి విద్యుత్ సెక్షన్‌లో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎస్. సూర్యనారాయణ సేవలు గణనీయమని మంథని ఏడిఈ వంగల వెంకటనారాయణ, రామగిరి ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి అన్నారు. పదవీ విరమణ పొందిన సందర్భంగా సహచర అధికారులు, సిబ్బంది ఆయనను ఆత్మీయంగా శాలువాతో సన్మానించారు. సూర్యనారాయణ సేవలను ప్రశంసించారు. ఈ రామగిరి సబ్ఇంజనీర్ సతీష్ పటేల్, లైన్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, భూమయ్య, లైన్‌మెన్లు శ్రీనివాస్, శివ, రమేష్, అసిస్టెంట్ లైన్‌మెన్లు ప్రభాకర్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఓసి ల హక్కుల సాధనకు 23 న ఓసి ల మహా ధర్నాకు చలో ఢిల్లీ

**- ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు**

**సూర్య - మానకొండూర్ :**



ఓసి ల హక్కుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 23 న ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయి ఓసి ల మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం, మానకొండూర్, సైదాపూర్ మండలాల వివిధ ఓసి కుల సంఘాల రాష్ట్ర జిల్లా నాయకుల నాయకుల తో కలిసి ఈనెల 23 న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓసి ల మహా ధర్నా విజయవంతం చేయాలని ఓసి జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రకుల పేద సామాజిక వర్గాలలోని పేద విద్యార్థినీ విద్యార్థులు, రైతులు , మహిళలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ విషయాల్లో జరుగుచున్న అన్యాయాన్ని పరిష్కరించుకునే దిశగా అన్ని వర్గాల ప్రజల పక్షాన దేశం నడి ఒడ్డున జరుగుచున్న ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ధర్నా నిరసన కార్యక్రమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కను విప్పు కలిగే విధంగా ఉంటుందని రామారావు తెలియజేశారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతుల్లేని 5 ఏండ్ల కాలపరిమితి కలిగి ఉండాలన్నారు.ఈడబ్లూఎస్ అర్హతకు వార్షికాదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, ప్రస్తుతం 50 శాతం పెంచకుండా ఉన్న రిజర్వేషన్లలో ఓసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సంపూర్ణంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు పండించిన పంటలకు రైతే ధర నిర్ణయించే భాగస్వామ్యం ఉండే చట్టం తేవాలని, రైతులకు రైతు భీమా వర్తించే పరిమితిని 70 సంవత్సరాలకు పెంచాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏనుగు చొక్కా రెడ్డి, ఐకాస రాష్ట్ర,జిల్లా నాయకులు పోల్సాని పీతాంబర రావు, యాళ్ల వెంకట్ రెడ్డి, మర్రి రాజిరెడ్డి, జనగామ దేవేందర్ రావు, పారిపెల్లి రాజిరెడ్డి, సంగసాని లింగారెడ్డి, కొక్కిరాల శ్రీనివాస్ రావు, గాజర్ల మల్లా రెడ్డి, కొత్త వెంకట్ రెడ్డి, దేవరాజుల మనోహర్ శర్మ, గర్రెపల్లి శంకర్ లింగం, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఆదివారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమురయ్య వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థ ఓసీపీ--2 విస్తరణలో భాగంగా రాజాపూర్ గ్రామాన్ని సేకరిస్తున్న విషయం విదితమేనని తెలిపారు. ఎస్సారెస్పీ కెనాల్‌కు ఆనుకుని ఉన్న సుమారు 50కి పైగా ఇండ్లకు అధికారులు పర్మనెంట్ నెంబర్లు కేటాయించినప్పటికీ కలెక్టర్ విడుదల చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ లిస్ట్‌లో వారి పేర్లు రాలేదని, వాటిని లిస్ట్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సింగరేణి సంస్థ 414 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రయత్నిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఆ భూమిని ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టిన తరువాతనే సేకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో అర్హులైన వారికి సింగరేణి అధికారులు పర్మనెంట్ నెంబర్లు కేటాయించకుండా టెంపరరీ నెంబర్లు మాత్రమే వేసారని, అటువంటి ఇండ్లకు పర్మనెంట్ నెంబర్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా నేషనల్ హైవే పనుల్లో భాగంగా భూములు కోల్పోయిన పలువురు గ్రామ రైతులకు బావులు, భూములకు ఇప్పటికీ పరిహారం అందలేదని, వారికి తక్షణమే పరిహారం అందేలా చూడాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు కలెక్టర్ కోయ శ్రీహర్ష కి ఫోన్ చేసి రాజాపూర్ గ్రామ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించినట్లు సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమురయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్లెల సుమన్, కలవేన అభిలాష్ తదితరులు, పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి పొనగంటి మధు

**సూర్య జమ్మికుంట**



మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుంది. దీనికోసం అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది.దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పొనగంటి మధు,అతని 100 మంది అనుచరులతో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.గడిచిన రెండు ఏళ్లలో బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఆదరణ లేదని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఇదే జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పొనగంటి మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్కను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని భావను హత్య చేసిన బామ్మర్దులు

**సూర్య చొప్పదండి**



మద్యానికి బానిసై అక్కను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని, బావ పై దాడి చేసి తీవ్రంగా కొట్టి హత్య చేసిన బామ్మర్దుల ఉదాంతం వివరాలలోకి వెళితే ఎస్సై నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణంలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన పెరుమాండ్ల ఆనంద్ (42)కు భార్య లత, ఇద్దరు కుమారులు ఉన్నారు. మద్యానికి బానిసైన ఆనంద్ భార్య పిల్లలను పట్టించుకోకపోవడంతో లత తన తల్లి గారి ఊరైన పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం లోని కానశీపల్లి వెళ్ళిపోయింది. అయితే ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇటీవల కాపురానికి వచ్చిన భార్యను, భర్త మళ్లీ కొట్టడం తిట్టడం ప్రారంభించాడు ఇట్టి విషయం తన సోదరులైన సతీష్,, సంతోష్ లకు లత చెప్పడంతో వారు కోపంతో చొప్పదండి వచ్చి కర్రలతో దాడి చేసి హతమార్చారని మృతుని సోదరుడు తిరుపతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన సోదరులపై కేసు అవుతుందని సాక్షాదారాలను చెరిపివేసిన లత పై కూడా తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## ఆదివరహ స్వామిని దర్శించుకున్న ప్రముఖ వైద్యులు.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణ చారి కమాన్ పూర్ పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహస్వామిని ఆదివారం దర్శించుకున్నారు. రమణాచారికి పూజారులు హర్ష స్వాగతం పలికి వేద మంత్రాల మధ్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి వద్ద డాక్టర్ రమణాచారి కుటుంబ సమేతంగా అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ చారి కి ఆలయం తరఫున శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కల్వల సంతు, శ్రీనివాస్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**సూర్య - కథలాపూర్**



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్,యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు.మండలంలోని భూషణ్ రావు పేట గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బత్తుల నరేష్ కు చెందిన టిప్పర్ ను రెవెన్యూ అధికారులు పట్టుకొని పోలీసులకు అప్పగించారని పేర్కొన్నారు.పోషానిపేట గ్రామానికి చెందిన టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు పై చర్యలకు డిమాండ్.

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం.**

**సూర్య, ఇల్లంతకుంట**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యల మీద తగిన చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం డిమాండ్ చేశారు.ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం, మాజీ మంత్రి అంబటి రాంబాబు చంద్రబాబు ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనదన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి బూతు పురాణం అందుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని అన్నారు.అంబటి రాంబాబు వాడిన పదజాలం కేవలం రాజకీయ విమర్శ కాదని, వ్యక్తిగత దూషణ, అసభ్యతతో, సంస్కారహీనమైన భాషతో కూడిందేనన్నారు. ఇది తెలుగు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉంది,వీటిని ప్రజాస్వామ్యవాదులు అంతా ఖండించాలన్నారు.

**అంబటి రాంబాబు ఖబర్దార్!!**

మరోసారి ఇలాంటి అవాకులు,చేవాక్కులు పేలిస్తే తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసి తిరస్కరించిన బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు.

## నిత్యావసర సరుకులు సరసమైన ధరలో అందించాలి.

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజలకు నిత్యావసర సరుకులు సరసమైన మరియు నాణ్యమైన ధరలో అందించాలని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద గల టౌన్ మార్ట్ ఆధ్వర్యంలో గత సంక్రాంతికి వెయ్యి రూపాయల నిత్యావసర సరుకులు కొన్న వారికి కూపన్లు పంపిణీ చేశారు. ఆయా కూపన్ లో ఆదివారం ఓపెన్ చేసి ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఇందులో మొదటి బహుమతి టి.రమేష్ (మిక్సీ) కమాన్ పూర్, రెండవ బహుమతి ఎన్.సంతోష్ కిష్టంపల్లె (కుక్కర్), కే.రమ రాజాపూర్ (డిన్నర్ సెట్) ఎస్సై వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో షాపింగ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు చౌకగా మరియు నాణ్యత గల వస్తువులు అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్ట్ యజమాని ముద్దసాని నాగరాజు, పోలీస్ సిబ్బంది మల్లయ్య, మరియు శ్రీనివాస్ తో పాటు పిడుగు సారిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు.

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం సారంగాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు సారంగాపూర్ మండలంలోని పెంబట్ల బస్టాండ్ ప్రధాన రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ ను దహనం చేసేందుకు యత్నించగా సారంగాపూర్ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు ప్రధాన రహదారిపై బైఠాయించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నోటీసుల పేరిట రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.టిఆర్ఎస్ నాయకులను సారంగాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు డు తేలు రాజు,మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, సీనియర్ నాయకులు సాంబార్ గంగాధర్, పంపార్తి రంజిత్,బండారి వెంకటేష్, సుమన్,భాస్కర్ నాయక్, మ్యకల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్ బల్మూరి వెంకట్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం మానాల నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆదివారం లక్ష్మినరసింహ స్వామి వారి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మానాల సర్పంచ్ బల్మూరి పాపారావు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ విచారణకు హాజరై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

## - బిఆర్ఎస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య చందుర్తి**

కెసిఆర్ సీటు విచారణకు హాజరై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి అన్నారు.తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్ర అభివృద్ధి కి పాటు పడుతుంటే అయన దిష్టి బొమ్మ ను బి ఆర్ ఎస్ శ్రేణులు దహనం చేయడాన్ని తీవ్రంగా కండిస్తూ నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు మండలం లోని పలు గ్రామాలలోబి ఆర్ ఎస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నేపథ్యంతో పాటు, కుటుంబ సభ్యుల రాజకీయ సిని హీరోయిన్ల ఫోన్ ట్యాంపరింగ్ వ్యవహారంతో ఇబ్బందులను సృష్టించి ఇబ్బందులకు గురిచేసిన కెసిఆర్ సీట్ విచారణకు హాజరై తన నిజాయితీ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు గొట్టే ప్రభాకర్, శ్రీనివాస్, అనిల్, దారం రామచంద్రం, మధు, కృష్ణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## వారసంత ప్రారంభోత్సవానికి హాజరుకండి.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి లో ఈ నెల 3వ తేదీన నూతనంగా ప్రారంభించే వారసంత కు హాజరు కావాలని గ్రామ సర్పంచ్ పోల్ దాసరి వనిత-సాయి కుమార్ కోరారు. ఈ మేరకు ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించే వారసంత ఏర్పాటుకు కరపత్రాలను సర్పంచ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సంత జూలపల్లి, ఆదర్శనగర్ శ్రీరామ్ నగర్, మల్లికార్జున నగర్, ప్రశాంత్ నగర్ ,ములకలపల్లి వాసులకు అందుబాటులో ఉంటుందని అందుకొరకే వారసంతను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, వార్డు సభ్యులు ఇరుగు రాళ్ల రమేష్, ఇరుగు రాళ్ల రాజు, ఇరుగు రాళ్ల జీవనజ్యోతి, సాగర్ల సౌజన్య, సొప్పరి సంతోష్ కుమార్, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 13 నర్సరీలు...82,200 మొక్కల పెంపకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో 13 నర్స రీలు ఏర్పాటు చేశారు. రాబోయే వర్షాకాలంలో హరితహారంలో మొక్కలు నాటడానికి నర్సరీ లో మొక్కలు పెంచుతున్నారు. నూతనంగా 6 ఇ 8 సెంటీమీటర్ల తో 18 వేల మొక్కలు పెంచనున్నారు. వీటికి రూ.2.20 లక్షల నిధులు కేటాయించారు. పాత చిన్న బ్యాగ్ లో నుండి పెద్ద బ్యాగ్ లోకి కన్వర్షన్ చేయనున్నారు. 9 ఇ 11 సెంటీమీటర్ల తో 62,200 బ్యాగ్ లలోకి మొక్కలను మార్చనున్నారు. దీనికి రూ.15.77 లక్షల నిధులు కేటాయించారు. ఎర్ర మట్టి, నల్ల రేగడి మట్టి, ఎరువు 2 : 1 : 1 నిష్పత్తిలో బ్యాగ్ లలో కలుపుతారు. మర్రి, చింత, వేప, జువ్వ, నేరడి, ఖర్జుర, టేకు లాంటి మొక్కలను పెంచుతున్నారు. రామయ్యపల్లె, ఆదివారంపేట, లద్నాపూర్, బేగంపేట, నాగేపల్లి, రత్నాపూర్, కలవచర్ల, జల్లారం, లొంకకేసారం, పన్నూరు, సుందిళ్ల, ముస్త్యాల, నవాబ్ పేట గ్రామాలలో నర్సరీలు ఏర్పాటు చేశారు. సింగరేణి ప్రభావిత గ్రామాలైన రాజాపూర్, పెద్దంపేట గ్రామాలలో నర్సరీ లు ఎత్తివేశారు. చందనాపూర్ లో అనివార్య కారణాల వల్ల నర్సరీ ఏర్పాటు చేయలేదు. ఈ నర్సరీ పనులను ఎంపిడివో బద్రి శైలజ రాణి ఆధ్వర్యంలో ఇంచార్జి ఏపీవో వరకాల మౌనిక, మల్క అఖిల, లింగాల సుప్రియ తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ లు పనులను పర్యవేక్షిస్తున్నారు.

## విద్యారంగాన్ని నిరాశపరిచిన బడ్జెట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ అటు విద్యా రంగాన్ని, ఇటు మధ్యతరగతి వేతన జీవులను తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ టి ఆర్ టి ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ అంతా 'హైటెక్' హంగులతో నిండిపోయిందని, విదేశీ క్లౌడ్ కంపెనీలకు 2047 వరకు పన్ను మినహాయింపులు ఇస్తూ బడా కార్పొరేట్లకు పీట వేసిన ప్రభుత్వం, దేశ వెన్నెముకగా ఉన్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరియు నిరంతరం పన్నులు చెల్లించే ఉద్యోగులను విస్మరించిందని పేర్కొన్నారు.బడ్జెట్‌లో (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డిజిటల్ విజ్ఞాన కేంద్రాల వంటి భారీ ప్రకటనలు చేసినప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు, ఉపాధ్యాయ నియామకాలకు కేటాయింపుల ఊసే లేదన్నారు. గ్రామీణ విద్యార్థులకు అందే నాణ్యమైన విద్య కంటే హైటెక్ ప్రయోగాలకే ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని, జిడిపిలో విద్యారంగానికి 6% నిధుల కేటాయింపు అనే డిమాండ్‌ను ఈసారి కూడా తుంగలో తొక్కారని మండిపడింది.



## మేడిపల్లి సత్యం చొరవతో మైసమ్మ చెరువుకు నీరు

**- రైతుల కళ్లలో ఆనందం, కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు**

**- రైతుల ఆకాంక్ష నెరవేర్చిన మేడిపల్లి సత్యం**

**-- మైసమ్మ చెరువులోకి నీటి విడుదల**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలోని మైసమ్మ చెరువులోకి నారాయణపూర్ చెరువు నుంచి నీటిని విడుదల చేయడం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి చొరవతో సాధ్యమైంది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, గంగమ్మ తల్లికి చీర, పసుపు, కుంకుమ, పూలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతులు పంటపొలాలు ఎండిపోతున్నాయని రోడ్లెక్కితే తప్ప నీళ్లు ఇవ్వని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలిసిన నాయకుడిగా, గత రెండు సంవత్సరాలుగా సకాలంలో సాగునీటిని అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ ప్రాంత సాగునీటి అభివృద్ధికి ఎమ్మెల్యే గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరి నారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు కడారి మల్లేశం, సర్పంచులు నేరెళ్ల మహేష్, రాజశేఖర్ రెడ్డి, ఏనుగుల తిరుపతి, సామంతుల గంగవ్వ, పిట్ల శేఖర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి, నాయకులు మ్యాకల మల్లేశం, రాఘవ రెడ్డి, రాజమల్లు, రాజనర్సు, గుమ్మడిదారి వెంకటి, విలాసాగరం కుంటయ్య, హుస్సేన్, గంగయ్య, పర్లపల్లి ప్రసాద్, రాజ్‌కుమార్, గుర్రం ప్రవీణ్, తోకల శ్రవణ్, అజయ్, సంతోష్, తిరుపతి రెడ్డి, బొడ్డేలి భరత్, చిలువేరి ప్రసాద్, పాశపు కిషన్ రెడ్డి, మహంకాళి గంగయ్య, సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకీ సోమ, విజయ్, శ్రీను, రంజిత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ కు సిట్ నోటీసులపై నిరసనగా బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలో భాగంగానే సిట్ నోటీసులు జారీ చేసిందని బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ద్విచక్ర (బైక్) వాహనాలతో ర్యాలీని ప్రారంభించి పురవీధుల గుండా "కాంగ్రెస్ ప్రభుత్వానికి" వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వరకు చేరుకుని అక్కడి నుంచి తిరిగి పోలీసు స్టేషన్ దారి గుండా కమాన్ పూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీతో చేరుకున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. అనంతరం "కాంగ్రెస్ సర్కార్" దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు కొందరు తీసుకుని వస్తుండగా అక్కడే బందోబస్తుగా ఉన్న ఎస్ ఐ కొట్టె ప్రసాద్ తో పాటు పోలీసులు హుటాహుటిన బీఆర్ఎస్ శ్రేణుల వద్దకు చేరుకుని అడ్డుకున్నారు. "దిష్టి బొమ్మ" ను తగాల పెట్టవద్దని పోలీసులు వారించారు. ఈ నేపథ్యంలో ఒక వైపు పోలీసులు మరోవైపు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య "దిష్టి బొమ్మ" ను లాక్కునేందుకు పోటా పోటీ పడ్డారు. కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎట్టకేలకు "కాంగ్రెస్ సర్కార్" దిష్టి బొమ్మను పోలీసులు లాక్కొని అక్కడి నుంచి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, నాయకులు పల్లె నారాయణ, వరాల ఎల్లయ్య, పులిపాక రాయలింగు, మేకల ఎల్లయ్య, చొప్పరి తిరుపతి, కోయడ కుమార్ యాదవ్, జాబ్ శ్రీనివాస్, భూపెల్లి మల్లేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు సిట్ నోటీసులపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

**- ప్రధాన కూడలి వద్ద నిరసన సీఎం దిష్టిబొమ్మ దగ్ధం**

**సూర్య రుద్రంగి**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వంలో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని ఇందిరాచౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాలతో నాయకులతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరుపారాణి - మహేష్, నాయకులు నల్ల కండువాలతో కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ దేశంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో పాలన చేతకాక ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలును తుంగలో తొక్కుతూ ప్రశ్నించే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభత్వానికి భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రజల సమస్యల నుంచి దృష్టి మల్లించేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ అవలంబిస్తూ అక్రమ కేసులు పెడుతుంది అన్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ పెరుగుతుంది

## -ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి - రుద్రంగిలో విజేతలకు బహుమతులు అందజేత

**సూర్య రుద్రంగి**

గ్రామీణ యువత క్రీడల్లో మరింత రాణించాలని, క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకకు నాయకులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి 25 వేల రూపాయలు తో పాటు కప్పు ను తంగళ్లపల్లి, రెండవ బహుమతి 15 వేల రూపాయలు కప్పను రుద్రంగి టీమ్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను ఉత్సాహపరుచాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో రుద్రంగి టీమ్ సభ్యులు ఉమ్మడి కరీంనగర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలన్నారు. యువత ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ తో పాటు పలువురితో స్నేహభావ సంబంధం నెలకుంటుందన్నారు. ప్రథమ బహుమతి 25 వేలు దాత బోయిని రాజు, ట్రోఫిల దాత ఎర్రం గంగనర్సయ్య బ్రదర్లతో పాటు పలువురు దాతాలను టోర్నమెంట్ నిర్వాహకులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ సామ మోహన్ రెడ్డి నాయకులు ఎర్రం గంగనర్సయ్య, తర్రె మనోహర్, నంద్యాడపు వెంకటేష్, ఉప్పులూటి గణేష్, ఎర్రం అరవింద్, పడాల గణేష్, పొన్నూరు శ్రీనివాస్, పుట్కపు మహిపాల్, కొడగంటి శ్యామ్ తోపాటు క్రీడాకారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా... ఆదరించండి

## - 22వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి తలకొక్కుల శ్యామల

**సూర్య, హుజురాబాద్.**



హుజురాబాద్ మున్సిపాలిటీలోని 22వ వార్డులో మరింత అభివృద్ధి చేయడానికి మీ ముందుకు వచ్చాను నన్ను ఆదరించండని 22వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలకొక్కుల శ్యామల బి ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆమె వార్డులో ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాజకీయరంగంలో యువకులు మహిళలు రావాలని మాజీ సీఎం కేసీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో తాను పోటీలో నిలుస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సహకారంతో ముఖ్య నాయకుల సూచనల మేరకు పనిచేస్తానని అన్నారు. వార్డు సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఒక మహిళగా, గృహిణిగా తాను సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్నానని అన్నారు. రాజకీయాలకు కొత్తగా వచ్చిన అన్ని విషయాలు తెలుసుకొని నేర్చుకొని మీకు అన్నివేళల్లో సేవలందించడానికి ముందుకు వస్తానని అన్నారు. మహిళలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తనకు టికెట్ ఇచ్చారని మీ అందరి ఆశీర్వాదంతో విజయం సాధించి వార్డులు మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రవీందర్రావు, పుల్లూరి ప్రభాకర్ రావు, కొలిపాక శ్రీనివాస్, మల్లారెడ్డి,శంతన్ రెడ్డి, చందా గాంధీ, టి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా

**సూర్య, తిమ్మాపూర్**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మాజీ సీఎం చంద్రశేఖర రావును సిట్ అధికారులు నేడు విచారిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా శాఖ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ మండలం అలుగునూర్ చౌరస్తాలో పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అలుగునూర్ చౌరస్తాలో ధర్నా చేసి, రాస్తారోకో నిర్వహించారు. అంతకుముందు బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ జాతిపిత మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడం హేయమైన చర్య అని అన్నారు. కక్ష సాధింపు చర్యలో భాగంగా కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం సునకానందం పొందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వినాశనం మొదలైందని, ఇదే బీఆర్ఎస్ పార్టీకి శుభ సూచికని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ల్యాగల దేవేందర్ రెడ్డి

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీని ఉపసర్పంచ్‌లు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేణికుంట గ్రామ ఉప సర్పంచ్ ల్యాగల దేవందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పోలం మల్లేష్ యాదవ్ రామక్రిష్ణకాలనీ, నోముల రాజేష్ గౌడ్ కొత్తపల్లి, గౌరవ అధ్యక్షులుగా గోట్టుముక్కుల సంపత్ రెడ్డి పర్లపల్లి, ప్రధాన కార్యదర్శిగా తక్కళ్లపల్లి మనోహర్ వచ్చునూర్, లీగల్ అడ్వైజర్‌గా మెరుగు మోహన్ గౌడ్ పోలంపల్లి, సంయుక్త కార్యదర్శిగా నీలం కళావతి- విద్యాసాగర్ రెడ్డి గొల్లపల్లి, కార్యదర్శిగా పెంట చంద్రయ్య మక్తపల్లి, మండల అధికార ప్రతినిధులుగా మేకల మహేష్ మొగిలిపాలెం, నీలం ఓదెలు పోరండ్ల, కార్యవర్గ సభ్యులుగా చింతల యాదగిరి నర్సింగాపూర్, నీలం జలపతి రెడ్డి లక్ష్మీదేవిపల్లి, ఆలువాలా పణీత్ ఇందిరా నగర్, అందె శేఖర్ రాంహనుమాన్నగర్, కామెర చంద్రయ్య బాలయ్యపల్లి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దేవందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా మండల ఉపసర్పంచ్‌లకు ఎలాంటి సమస్యలు ఉన్న తాను ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పైడిపల్లి ఆంజనేయులు, దాడి సంపత్, రేణుక-శ్రీనివాస్, పొందుర్తి రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు సిట్ నోటీసులపై ముత్తారంలో నిరసనలు

**సూర్య, ముత్తారం**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ముత్తారం మండల కేంద్రంలో నిరసన సెగలు రాజుకున్నాయి. బీఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేక, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇలాంటి కుట్రలకు తెరలేపారని ధ్వజమెత్తారు. రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని ఈ ప్రభుత్వం, ఫోన్ ట్యాపింగ్ పేరిట అక్రమంగా వ్యవహరించడం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ముత్తారం ఏఎంసి మాజీ చైర్మన్ గుజ్జుల రాజి రెడ్డి, ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్రావు, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ ఎంపీటీసీ పప్పు స్వరూప చంద్రమౌళి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ ధర్నా - రాస్తారోకో

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చెలిమెడ లక్ష్మీ నరసింహ రావు ఆదేశాల మేరకు మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్‌కు సిట్ అధికారులు విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ కోరుట్ల - వేములవాడ రహదారిపై అరగంట సేపు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం భూమ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్‌పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మామిడి పెల్లి రవి,నాంపల్లి లింబాద్రి, ఎండి రఫీ, దొప్పల జలందర్, గుండారపు గంగాధర్, సోమ దేవేందర్ రెడ్డి, నల్ల గంగాధర్,సర్పంచులు బద్దం మహేందర్ రెడ్డి,భూమయ్య, గంగారెడ్డి, పోతు శేఖర్, ఎగ్యారవు లింబాద్రి, జలంధర్, ముంజ దశరథశ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెల పేట కోదండ రామాలయం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని గోడిసెలపేట్ గ్రామ కోదండ రామాలయ ఆలయ నూతన కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్షులు చిలువేరి వెంకటేష్, ఉపాధ్యక్షులు అలిశెట్టి అశోక్, కోశాధికారి బద్రి చంద్రయ్య, ప్రధాన కార్య దర్శి గుర్రం దశరథ్, కార్యదర్శి గర్వకుర్తి దిలీప్, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన కమిటీకి, కందికట్ల అమృత రాజేష్ సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బద్దపురి జలంధర్, అల్లె వెంకటేష్ మొగిలి శేఖర్, బద్దపురి హరీష్ పాల్గొన్నారు.



## కందుగుల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ప్రదీప్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా అక్కిపెల్లి ప్రదీప్ ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలో జరిగిన పద్మశాలి సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కుసుమ స్వామి, కార్యదర్శిగా ఇప్పలపెల్లి రామకృష్ణ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తలకొక్కల శ్రీకాంత్, గాజుల శివకృష్ణ, జనార్ధన్, వెంకటస్వామి, రాజు, అనిల్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు

**సూర్య, హుజురాబాద్**



మున్సిపాలిటీల 2వ సాధారణ ఎన్నికలు 2026లో విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటిలకు ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఏపీవో, ఓపిఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ తూముల మాధవ రావు మాట్లాడుతూ...ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనలు పాటించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మడిలేశ్వర స్వామి జయంతి వేడుకలు

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్‌లో రజకుల కులదైవం శ్రీ మడిలేశ్వర స్వామి జయంతి వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ నలుమసు పుష్పలత వైకుంఠంలు మడేలేశ్వర స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోధనపు శారద, ధర్మయ్య, గ్రామ రజక కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణులు నిరసన

**సూర్య మల్యాల**



కెసిఆర్‌పై సిట్ విచారణకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలోని ఆదివారంమండల బిఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వ హించారు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ నూక పల్లి తాజా మాజీ సింగల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు బి ఆర్ ఎస్ నాయకులు రౌతు రవి వర్మ అనిల్ రెడ్డి ప్రవీణ్ పొన్నంమల్లేష్ గౌడ్ బెజ్జంకి చిన్న దుర్గయ్య పోతరాజు శ్రీనివాస్ ఎండి రియాజ్ చందు అశోక్ నగేష్ రంజిత్ గణేష్ పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన విద్యుత్ ఉద్యోగికి సన్మానం

**సూర్య - ఎలిగేడు**



టీఎస్ఎన్‌పీడీసీఎల్‌లో గత కొన్నేళ్లుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన శివపల్లి సూర్య నారాయణను ఆదివారం ఎలిగేడులో సహ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. జూనియర్ లైన్‌మన్ నుండి సీనియర్ లైన్‌మన్ వరకు వివిధ హోదాల్లో విధులు నిర్వహించి ఒక ఉత్తమ ఉద్యోగిగా అంకిత భావంతో పనిచేసి అధికారులు,వినియోగదారుల అభిమానాన్ని చూరగొన్నారని ప్రశంసించారు. ఈ వేడ్కోలు కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు వెంకటేశం, తిరుపతి రెడ్డి, లైన్‌మెన్లు భాస్కర్, సత్యం, సంపత్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్-XII విజయవంతం

## - జిల్లాలో 37 మశీది బాల కార్మికులకు విముక్తి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్,ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వ హించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 2026 సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది ఇందులో 37



మంది బాలకార్మికులను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచడం జరిగిందన్నారు. అదే విధంగా 18 సంవత్స రాలలోపు ఉన్న పిల్లలతో పని చేస్తున్న వారిపై ఐదు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతా యుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని ఎవరై నా బాలలను పనిలో పెట్టుకున్న,ఎక్కడైనా పని చేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచా రం తెలిసిన వెంటనే డయల్ 100కి కాల్ చేసి పోలీసుకి సమాచారం ఇవ్వలని తెలిపారు. బాల కార్మికులుగా పెట్టుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్-XII విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను,సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులపై నిరసన జ్వాలలు

## - కోరుట్ల బస్ స్టాండ్ నుంచి తిప్పపురం వరకు భారీ బైక్ ర్యాలీ



**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కక్షసాధింపు చర్యలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ సమరశంఖం పూరించింది.తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారణ పేరుతో సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ, వేములవాడ



నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహారావు సమక్షంలో నేడు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.తెలంగాణ అస్థిత్వానికి ప్రతీక అయిన కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఈ దాడులను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇందులో భాగంగా కోరుట్ల బస్ స్టాండ్ నుండి తిప్పపురం తెలంగాణ చౌక్ వరకు వందలాది మంది కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.తప్పుడు కేసులతో, విచారణల పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి, కేవలం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధించడమే ధ్యేయంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ర్యాలీ ద్వారా గట్టి హెచ్చరిక చేశారు "కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. తెలంగాణ కోట్లాది మంది గుండె చప్పుడు" అనే నినాదాలతో వేములవాడ వీధులు హోరెత్తనున్నాయి. ఈ ప్రజాస్వామ్య పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని చల్మెడ లక్ష్మి నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణ విధానంలో విఫలం

### - మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి

**సూర్య జగిత్యాల అర్బన్**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుపేదలకు పూర్తి నిరాశజనకమైన బడ్జెట్ అని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి విమర్శించారు. జగిత్యాలలో ఆదివారం విజయలక్ష్మి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలు అందుబాటులో తేకపోవడంతో సామాన్యులకు ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయన్నారు. యువతకు ఉపాధి కల్పించే స్పష్టమైన ప్రణాళిక లేదని, యువత, మహిళా అభివృద్ధి సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆమే ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ అంత అంకెల గారడీ తప్ప, సామాన్యలకు ప్రయోజనం చేకూరలేదని విజయలక్ష్మి పేర్కొన్నారు.

## సింగరేణిలో జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ (జెఎస్ఓ)గా ఈశ్వర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆదివారం కొత్తగూడెంలో జరిగిన సింగరేణి ఇంటర్నల్ జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షలో రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఈశ్వరచంద్ర సాయి ఎంపికయ్యారు. ఈయన ప్రస్తుతం మందమర్రి రీజినల్ కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్‌లో అసిస్టెంట్ కెమిస్ట్‌గా పని చేస్తున్నారు. ప్రతిభ కనబరిచి పోస్టుకు ఎంపికైన ఈశ్వరచంద్ర సాయి పట్ల స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు, మిత్రులు బోగే సతీష్, బొంగరాల రవి హర్షం వెళ్లబుచ్చారు.

## కోనరావుపేటలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య కోనరావుపేట**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ కోనరావుపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి చల్మడ లక్ష్మీ నరసింహ రావు ఆదేశానుసారం ఊరురా గ్రామ శాఖ అధ్యక్షులు సమక్షంలో భారీ నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాలు చేపట్టారు. ఈ రోజు మండల కేంద్రంలోని చౌరస్తాలోను పలు గ్రామాల్లోను సిట్ నోటీసులు నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమంలోధర్మారం,మల్కపేట,మర్తనపేట,కొలనూర్, కొండాపూర్ పలు గ్రామాల్లోనూ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు కార్యకర్తలు ప్లే కార్డ్స్ చేబూని నిరసన ఆందోళనలు వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య,సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి,సర్పంచులు అరవింద్ రావు,బొజ్జ మల్లేశం,నాయకులు మంతెన సంతోష్,అనుపాటి భూమిరెడ్డి, గోగు ప్రతాప్ రెడ్డి,దొంతరవేని శ్రీనివాస్ గౌడ్,పోట్లపల్లి గోపాల్ రావు,నాగుల రాజు,కొమ్ము మల్లయ్య,తాళ్లపల్లి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ద్వితీయ బ్రహ్మోత్సవాలు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని బావుసాయిపేటలో శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా ఆదివారం జరిగాయి.ఈ సందర్భంగా బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్మడ లక్ష్మీనరసింహారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిక్కల నవీన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, సెస్ వైస్ ఛైర్మన్ తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షులు బైరగోని మల్లయ్య, మాజీ సర్పంచ్ కేందే గంగాధర్,గోపు పర్శరాములు,నాయకులు చీటి రామ్మోహన్ రావు, చీటీ రామారావు ,పూరడి తిరుపతి యాదవ్, ఊరడి రమేష్, ఎక్కలదేవి రవి, షేక్ యూసుఫ్,తిక్కల లక్ష్మణ్, సయ్యద్ షాదుల్, మారూపాక రాములు, షేక్ నజీర్ ఎక్కలదేవి మల్లేశం, గూగులోత్ జగన్ నాయక్ పాల్గొన్నారు.

## శ్రీ గుట్ట వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారులోని అడవిలో గల గుట్టలో స్వయంభువుగా వెలసిన శ్రీ గుట్ట వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రోజున గ్రామస్తులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. రేగుంట సాతారం, రామారావు పల్లె, గుండంపల్లి ,గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.భక్తులు అందరూ గుట్ట పైకి వెళ్లి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.. అనంతరం భక్తులకు అన్నదానము నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, మాజీ సర్పంచ్లు మరిపెల్లి నారాయణ గౌడ్, సామల్ల లావణ్య వేణు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు మోర హనుమాన్లు, ఏనుగు మల్లారెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, మిట్టపల్లి రాంరెడ్డి, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కొప్పెల మైపతి రెడ్డి, పుట్టుకం రాజారెడ్డి, ఓరగంటి లక్ష్మణ్, నాగిరెడ్డి నర్సారెడ్డి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గండి వెంకటేశ్వరస్వామి జాతర

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని గండి వెంకటేశ్వరస్వామి జాతర మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. అర్చకులు ఉదయం నుంచి పూజలు, హోమం లాంటి కార్యక్రమాలు జరిపించారు. స్వామివారిని ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. వచ్చిన భక్తుల కొరకు ఆలయ కమిటీ నిర్వాహకులు మహా అన్నదానం, నీటి వసతి లాంటి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మడిశెట్టి అభిలాష్ వార్డు సభ్యులు పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్ నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగా నర్సయ్య, గట్ల అఖిల్, తో పాటు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రవిదాస్ మహారాజ్ 649వ జయంతి


**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మోచి సంఘం ఆధ్వర్యంలో మోచి కుల గురువైన శ్రీ సంతు రవిదాస్ మహారాజ్ 649వ జయంతిని ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని ప్రగతి నగర్ లో మోచి సంఘ భవనంలో సంత్ రవిదాస్ జన్మదిన వేడుకలను మోచి కులస్తులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోచి కుల నాయకులు మాట్లాడుతూ సంతు రవిదాస్ 1398లో వారణాసి సమీపంలోని సీర్ గోవర్ధన్ పూర్‌లో జన్మించారని అన్నారు.వారు చెప్పులు కుట్టే వృత్తిని చేస్తూనే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందారు.మనషులంద రూ సమానమని కులం కన్నా మంచి ప్రవర్తన ముఖ్యమని భోదించారు.కుల వ్యవస్థను,అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సమతావాదాన్ని భోదించారు.ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి రోజున శ్రీ సంత్ గురు రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు,మోచి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం మానాల నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదివారం లక్ష్మినరసింహ స్వామి వారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానాల సర్పంచ్ బల్మూరి పాపారావు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపు గూండా రాజకీయాలు చేసే చరిత్ర బిఆర్ఎస్....

**- మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు కరువైన అభ్యర్థులు...**

**- కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం...**

**- ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్న ఎమ్మెల్యే సంజయ్...- ఎమ్మెల్యే సంజయ్ ప్రజలే తగిన గుణ మాటలు చెబుతారు...**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ప్రజలు శాంతి భద్రతలతో జీవిస్తుంటే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని ప్రజల్లో అపోహాలు తయారు చేసి శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నాడని ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తే ఎమ్మెల్యే సంజయ్ కి నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని జువ్వడి కృష్ణారావు హెచ్చరించారు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏ విధంగా అయితే బిఆర్ఎస్ కు గుణపాఠం చెప్పారు అదే రీతిలో మున్సిపల్ ఎన్నికల్లో పునరావృతం అవుతుందని జువ్వాడ కృష్ణారావు తెలిపారు గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిహేను మంది మున్సిపల్ కౌన్సిలర్లను ఎన్నికల్లో గెలుపొందారు టిఆర్ఎస్ పార్టీ నుండి కేవలం ఎనిమిది మంది కౌన్సిలర్లు మాత్రమే గెలిచారు అప్పుడు మీ తండ్రి



కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రౌడీయిజంతో దుర్మార్గంగా కోరలేదు అనే సాకుతో ముగ్గురు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అక్రమంగా తీసుకెళ్లి టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వ్యక్తి చైర్పర్సన్ గా ఎన్నిక చేసుకున్నారని ఇలాంటి చరిత్ర మీది అలాగే గత జడ్పిటిసి ఎన్నికల్లో కోరుట్ల జెడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన వ్యక్తిని నామినేషన్ వేయకుండా బెదిరించి గుండా రాజకీయం చేసిన చరిత్ర మీది కానీ నేడు మీ దుర్మార్గాలు సగవని ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఈ ఎన్నికల్లో మీకు డిపాజిట్లు కూడా దక్కమని పోటీ చేసే అభ్యర్థులు మీకు కరువయ్యారని అందుకే ఇలాంటి దుర్మార్గాపు ఆలోచన చేస్తున్నారని ఇకనైనా ఈ ఆలోచన మానుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ ని జువ్వాడి కృష్ణారావు హెచ్చరించారు మీ తండ్రి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎకిన్ పూర్ లో నిర్మించినటువంటి బ్రిడ్జి మీరు చేసిన అవినీతి ఆర్థిక దాహానికి నిదర్శనమని నిర్మాణ దశలోనే ఒక పిల్లర్ పొంగి ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల మెట్పల్లి మున్సిపల్ ప్రజలందరూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు అధికార పార్టీ ప్రభుత్వానికి అండగా ఉంటే రానున్న రోజుల్లో మున్సిపాలిటీలన్నీ మరింత అభివృద్ధి చెందుతాయని కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ కోరుట్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయ్యూబ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల లక్ష్మీనారాయణ మరిపెల్లి జనార్ధన్ తెడ్డు విజయ్ సుమన్ అయిండ్ల గణేష్ గుర్రాల ప్రవీణ్ సోగ్రాభి ఏఆర్ అక్బర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల జాతి నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

**- తపస్ రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య.**

**సూర్య జగిత్యాల :**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య పూల మాలతో నివాళ్ళు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని అన్నారు. భారత దేశ భవిష్యత్ ముఖ చిత్రాన్ని రాజ్యాంగం ద్వారా బాబా సాహెబ్ ఆవిష్కరించారని అన్నారు. స్వతంత్ర భారతవనికి బడుగు బలహీన వర్గాలు, రాజకీయ, పౌర హక్కులు, రక్షణలు అన్ని సమగ్రంగా పొందుపరిచారాని పేర్కొన్నారు. అగ్రరాజ్యంగా పిలువబడే అమెరికా లాంటి దేశాల్లో తీవ్రమైన రాజకీయ అనిచ్చితి ఉన్నా మనం దేశంలో బలమైన సమాఖ్య వ్యవస్థను దూర దృష్టితో ఏర్పారచారని అన్నారు. అంబేద్కర్ బహుజనులు, దళిత, సబ్బండా వర్గాలకు జాతి నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమం నిర్వాహకులు నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబెద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ, పెన్షనర్ సంఘం జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కంటి అంజయ్య, తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతల కాంతారావు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు ధూమాల గంగారం, సుంకరపల్లి అశోక్, నల్ల సురేష్, మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, దాసరి ప్రవీణ్, రాగం రమేష్, కలబండ వెంకటి ఎస్ రాజేందర్, పడేగల లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి గజ్జల రాజు, బొల్లం ప్రభాకర్, సురేష్, బిట్ల ప్రకాష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండలం నల్లగొండలో ఆధ్యాత్మిక వైభవం

**- వేలాది భక్తులతో శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలు**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామం శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. గ్రామం మొత్తం భక్తుల జయజయధ్వానాలతో, భక్తి ఉత్సాహంతో మార్మోగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలను దర్శించుకునేందుకు చుట్టుపక్కల మండలాలు,నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి నల్లగొండ గ్రామాన్ని జనసంద్రంగా మార్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, మహా అభిషేకాలు, హోమాలు, వాహన సేవలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు దీర్ఘ



క్యూలలో నిలబడ్డారు. ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు గ్రామంలోని అన్ని ప్రధాన రహదారులు భక్తులతో కిటకిటలాడుతూ ట్రాఫిక్‌కు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడే స్థాయికి చేరాయి. గ్రామ వీధుల గుండా సాగిన ఉత్సవ మూర్తుల ఊరేగింపులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డప్పులు, మంగళ వాయిద్యాలు, భక్తిగీతాల నడుమ జరిగిన ఊరేగింపులు గ్రామానికి అపూర్వ శోభను తీసుకొచ్చాయి. మహిళలు పసుపు–కుంకుమలతో హారతులు ఇచ్చి స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆహ్వానించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. అన్నదానం, తాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయగా, శాంతిభద్రతల కోసం పోలీస్ శాఖ, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు. శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలు నల్లగొండ గ్రామాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రముగా మార్చి, భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేలా ఘనంగా ముగిశాయి.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆదిపెల్లి మహేష్ స్రవంతి దంపతులు

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు 11వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఆదిపెల్లి మహేష్ గౌడ్ స్రవంతి దంపతులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పట్టణ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ అంతర్గత కలహాలతో కలత చెంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ 11 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాసరి రాజశేఖర్ పార్టీలో నూతనంగా చేరిన ఆది పెల్లి మహేష్ స్రవంతి దంపతులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా లక్ష్మీ సరస్వతి హావనం

**- మాతలచే సామూహిక అఖండ లలిత సహస్రణామ స్తోత్ర పారాయణం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయంలో లలితమాత జయంతి సందర్భంగా శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మి సరస్వతీ హావనయజ్ఞ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. లలితమాత ఆలయ సేవా ట్రస్టు సభ్యులు, ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో ఆదివారం మాఘ శుద్ధ పౌర్ణమినీ పురస్కరించుకొని ఐదుగురు దంపతులు పాల్గొనగ యజ్ఞం నిర్వహించారు. బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణుశర్మ శాస్త్రోక్తంగా పూర్ణహుతి చేసి యజ్ఞకార్యక్రమాన్ని ముగించారు. లోక కళ్యాణర్థమై పౌర్ణమి సందర్బంగా ఉదయం 8 గంటలక నుండి సాయంత్రం వరకు మహిళలు లలిత సాహస్రణమా పారాయణం గావించగా, ఉదయం పూట శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నక్షత్ర హారతి, దీపాలంకరణ చేశారు.మాఘ మాసంలో జరుపుకొనే మొదటి పండగ పోచమ్మ తల్లికి చలి బోనం సమర్పిస్తారు. అందులో భాగంగానే జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడలోని పోచమ్మతల్లికి రాత్రి వండిన బోనాన్ని ఉదయమే మహిళలు చలి బోనంగా సమర్పించి కుటుంబాలను చల్లంగా చూడాలని బిసి సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర నాయకురాలు దాసరి రజని మొక్కులు చెల్లించు కున్నారు.కార్యక్రమంలో మార రాజేశం, చెల్లం సత్తయ్య, సతీష్, రాజేష్, మహేందర్, పాంపట్టి సులోచన, ఉటూరి కళ్యాణి, పెద్ది అశ్విని, శ్రీదేవి, ఉటూరి అర్చన, భక్తులు, మాతలు పాల్గొన్నారు.

# అర కోర వసతుల మధ్య గోవిందరాజుల జాతర

**- ఆలయ ఆవరణలో టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడ్డ జనం**

**- వసతులు కల్పించడం లో గ్రామ పంచాయతీ పాలక వర్గం విఫలం.**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఆదివారం రోజున జరిగిన గోదేవి భూదేవి సమేత గోవిందరాజుల కళ్యాణ మహోత్సవ జాతరలో జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో జనం రాగా అర కోర వసతులతో జనం నానా ఇబ్బందులు పడ్డారు కళ్యాణ మహోత్సవానికి వచ్చిన జనము టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతూ కొంతమంది స్వామి వారి కళ్యాణ మహోత్సవ మధ్యలోనే వెనుదిరిగారు. కోరిన కోరికలను తీర్చే కొండంత దేవుడి మొక్కలను తీర్చుటకు అనేకమంది వస్తున్నప్పటికీ వసతులను కల్పించడంలో గ్రామపంచాయతీ పాలకవర్గము ఆలయ కమిటీ విఫలమైందని జనం ఆరోపించారు. వాహనదారులకు వాహనాలు నిలపడానికి పార్కింగ్ స్థలము లేక తారు రోడ్డుపై ఇరుపక్కల వాహనాలను నిలపడముతో జనం ఇబ్బందులు పడ్డారు ఇకనైనా గ్రామ సర్పంచ్ ఆలయ ప్రాంగణంలో వసతుల ఏర్పాటుకు కృషిచేసి జనానికి ఇబ్బందులు లేకుండా చేస్తే బాగుంటుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# అధికార లాంఛనాలతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు

**- శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, పోచారం, ఎక్సైజ్ శాఖ కార్యదర్శి, కలెక్టర్, సీ.పీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య (24) అంత్యక్రియలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన సౌమ్య పార్థివదేహం ఆదివారం సాయంత్రం 4.00 గంటల సమయానికి ఆమె స్వస్థలమైన నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రానికి చేరుకుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఖురేషి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మి నారాయణ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సౌమ్య మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత





కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా కల్పించారు. విధి నిర్వహణలో సౌమ్య కనబర్చిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని శ్లాఘించారు. ఎంతో భవిష్యత్తు కలిగిన సౌమ్య చిన్న వయసులో అసువులు బాసిందని, ఈ సంఘటన యావత్ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. వీర మరణం పొందిన సౌమ్య బలిదానం వృధా కానివ్వమని, ఆమె మృతికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్ గ్రేషియా అందించడంతో పాటు, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా ఆమె కుటుంబానికి పూర్తి జీతభత్యాలతో కూడిన పెన్షన్ అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని, ఎక్సైజ్ సిబ్బందికి కూడా ఆయుధాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. విధి నిర్వహణలో ఉన్న వారిపై భవిష్యత్తులో ఎవరు కూడా ఈ తరహా దాడులు చేసేందుకు



భయపడేలా అవసరమైతే మరింత కఠిన చట్టాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. యువతను నిర్వీర్యం చేసే గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రాష్ట్ర పొలిమేరల వరకు తరిమికొట్టేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే గంజాయి స్మగ్లర్లను పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం ఆవేదన కలిగించిందని అన్నారు. కాగా, పోలీసు లాంఛనాలతో సౌమ్యకు తుది వీడ్కోలు పలుకగా, ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు సౌమ్య అమర్ హై అని దారి పొడుగునా నినాదాలు చేస్తూ విషణ్ణవదనాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సౌమ్య మృతితో మోస్రా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



# అచ్చమైన తెలంగాణ కవి మోతుకూరి అశోక్ కుమార్

**- మెలకువ తీరం పుస్తకావిష్కరణలో ప్రముఖ కవి నందిని సిధారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రచయితల సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రముఖ కవి మోతుకూరి అశోక్ కుమార్ రచించిన "మెలకువ తీరం" కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు విద్యా నగర్ లోని సీనియర్ సిటిజన్ ఫోరం సమావేశపు హాలులో చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు, ప్రముఖ కవి డాక్టర్ నందిని సిధారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ కవి తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం అధ్యక్షత వహించారు. డాక్టర్ వి శంకర్ పుస్తక పరిచయం చేశారు. తెరసం కామారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రుద్రంగి రమేశ్, సుప్పని సత్యనారాయణలు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ముఖ్య అతిథి డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ లితెలంగాణ పల్లె నుడికారాన్ని, అస్తిత్వ భాషను, తెలంగాణ పలుకుబడులను ఒడిసి పట్టిన కవి మోతుకూరి అశోక్ కుమార్. మనిషి జీవితంలోని




విభిన్న పార్శ్వాలు, మనిషిని యాంత్రికంగా మార్చుతున్న దృశ్యాన్ని అద్భుతమైన కవిత్వంగా మలచారు. మూడు దశాబ్దాలుగా తనదైన శైలిలో నిబద్ధతతో కవిత్వం రాస్తున్న సృజన కారుడు మోతుకూరి అశోక్‌లి అన్నారు. సభాధ్యక్షులు నాళేశ్వరం శంకర్ మాట్లాడుతూ అశోక్ కవిత్వం ప్రజలలో సామాజిక స్పృహను, ప్రగతిశీల చైతన్యాన్ని మేలు కొలపుతుందని, రంగుల తోట అనే కవిత ఇందులోని కవితలకు మేనిఫెస్టో లాంటిదని కొనియాడారు." మెలకువ తీరం "పుస్తకం పరిచయం చేసిన ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి శంకర్ మాట్లాడుతూ ఇందులోని కవితల నేపథ్యం, కవి దృక్పథం గురించి వివరించారు. తెలంగాణ పల్లె ఆత్మను పట్టుకొని ఇక్కడి యాసను, భాషను చక్కని శిల్పంతో చిత్రించారు. అన్నారు. ఆత్మీయ అతిథి తెరసం జంటనగరాల అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు, ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్, కవులు సిహెచ్ ప్రకాశ్, సిరిగాద శంకర్, గారు పెరుముల కైలాస్, వడ్ల రమేష్, సాయిలు, టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు చింతల లింగం, అంజయ్య సి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు అందోళన చేపట్టాయి. మాజీ సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను. ఆదివారం దగ్ధం చేశారు. మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, దేవరాజు, ఉస్మాన్, భాస్కర్, శ్రీరామ్ నాయక్, రాజు నాయక్, దేవరాజు, రవి, పద్మయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరైన చల్మెడ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండ లం సనుగుల గోవిందరాజుల స్వామివారి కల్యాణం ఆదివారం అంగ రంగ వైభవంగా జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియో జకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశా రు. వారి వెంట మాజీ కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు రాఘవరెడ్డి బైరగొని రమేష్, కరుణాకర్, రాజయ్య, గోపాల్ గబ్బర్ సింగ్, చందు, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా షాహిదా - పీర్ మహమ్మద్‌ను ప్రకటించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మహిళల వినతి**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించగా, ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో 11వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా షాహిదా పీర్ మహమ్మద్ పేరును ఖరారు చేయాలని కోరుతూ సుమారు 50 మంది స్థానిక మహిళలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మహిళలు మాట్లాడుతూ వేరే వార్డుకు చెందిన వ్యక్తికి టికెట్ ఇస్తే ప్రతి చిన్న పనికీ ఇతర వార్డులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ వార్డుకు చెందిన వ్యక్తికే అవకాశం కల్పిస్తే ప్రజా సమస్యల పరిష్కారం సులభమవుతుందని తెలిపారు. 11వ వార్డులో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో షాహిదా పీర్ మహమ్మద్ నిరంతరం కృషి చేస్తున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వార్డు ప్రజల్లో మంచి ఆదరణ కలిగిన వ్యక్తికి అవకాశం ఇస్తే, చందాలు వేసుకుని మరీ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మహిళలు ధీమా వ్యక్తం చేశారు. వినతిని స్వీకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ విధివిధానాలు, వార్డు పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమా న్ని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

## ఉచిత కోచింగ్ ట్యూషన్ గ్రామంలో ప్రారంభించిన కన్నం సుదర్శన్

**సూర్యబోయినపల్లి**

మండలము అనంతపల్లి గ్రామనికి చెందిన వాగేశ్వరి కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కన్నం సుదర్శన్ పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పం తో గ్రామంలో ఆదివారం ఉచిత కోచింగ్, ట్యూషన్ సెంటర్ ప్రారంభించారు. తల్లిదండ్రులు సహకరించి పిల్లలని పంపించడం జరిగింది. గురుకులకి అప్లై చేసుకున్న విద్యార్థులకి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందచేసి శిక్షణ ఇవ్వడం జరు గుతుంది. ప్రతి ఒక్కరు 1వ తరగతి నుండి 12 వ తరగతి విద్యార్థులు ఈ ఉచిత ట్యూషన్,కోచింగ్ సెంటర్‌ను వినియోగించుకోగలరని సుదర్శన్ కోరారు.

## రైతులు ఎరువుల కొనుగోలు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు**

**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుండి ఎరువుల కొనుగోలు యాప్ అందుబాటులోకి వచ్చింది. ఇకపై ఎవరైన రైతులు యూరియా కొనుగోలు చేయాలంటే ఖచ్చితంగా ఎరువుల యాప్ ద్వారానే తమకు కావాల్సిన యూరియా సంచులు ముందుగా బుకింగ్ చేసికోవాలి అని చందుర్తి మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు. రైతులకు యూరియా ఎరువుల సరఫరాను పారదర్శకంగా సులభంగా అందించేందుకు ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్ ను ప్రవేశపెట్టింది. ఇకపై యూరియా ఎరువులు ఆఫ్‌లైన్‌లో విక్రయాలు ఉండవు. రైతులు తప్పనిసరిగా యాప్ ద్వారా ముందస్తుగా బుకింగ్ చేసుకుని కొనుగోలు చేయాలని యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పనులు ప్రారంభించని ఇందిరమ్మ ఇల్లు రద్దు

**- ఎంపీడీవో భీమ జయశీల**

**సూర్య బోయినపల్లి**

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు నిర్మాణ పనులు ప్రారంభించక పోవడంతో మండలం లోని 177 ఇండ్లను రద్దు చేసినట్లు ఎంపీడీవో భీమ జయశిల తెలిపారు. బోయినపల్లి తోపాటు మండలంలో పలు గ్రామాలలో మొదటి విడత లో మంజూరైన ఇండ్ల నిర్మాణం చేపట్టని వారి మంజూరును రద్దు చేశారు. అనంతపల్లి 42, మండలంలోని పలు గ్రామా ల్లో 135 మొత్తం 177 ఇండ్లు రద్దు అయినట్లు ఈ సందర్భంగా తెలిపారు.